కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : సోమవారం, 29 జూలై 2024
సంపుటి: 14, సంచిక: 115, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## పెద్దిరెడ్డి పీఏ నివాసంలో ముగిసిన సోదాలు



**తిరుపతి జూలై 28(నిఘా న్యూస్):** పెద్దిరెడ్డి పీఏ శశికాంత్ నివాసంలో ముగిసిన సోదాలు మదనపల్లె ఫైళ్ల దగ్ధం వ్యవహారంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. హైదరాబాదులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి పీఏ శశికాంత్ నివాసంలో సోదాలు ముగిశాయి. ఏపీ పోలీసులు నిన్న రాత్రి నుంచి హైదరాబాదులోని అయ్యప్ప సొసైటీలో ఉన్న శశికాంత్ ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్నారు. పోలీసులు శశికాంత్ నివాసంలో భారీగా ఫైళ్లను మిగతా2లో..

## తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ



**న్యూఢిల్లీ జూలై 28 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం 10 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించింది. ఈ మేరకు శనివారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఏడుగురిని కొత్తగా నియమించగా ముగ్గురిని ఓ చోటి నుంచి మిగతా2లో..

# మన ఆటగాళ్లను ప్రోత్సహించండి

### దేశ వ్యాప్తంగా ఖద్దర్ విక్రయాలు 400 రెట్లు పెరిగాయి

### 112వ మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ పిలుపు



**న్యూఢిల్లీ జూలై 28 (నిఘా న్యూస్):** పారిస్ ఒలింపిక్స్‌లో బరిలోకి దిగుతున్న భారత అథ్లెట్లకు దేశం మొత్తం మద్దతుగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆయన నేడు 112వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ఎదుట భారత పతాకాన్ని రెపరెలాడించే అరుదైన అవకాశం వారికి ఉందని మనం వారిని ఖచ్చితంగా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పలు అంశాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. యూకేలో జరిగిన అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్ 2024లో పాల్గొని పతకాలు సాధించిన జట్టును ప్రధాని అభినందించారు. ఇటీవల గణిత ఒలింపిక్స్ కూడా జరిగాయని దాదాపు 100 దేశాలు పాల్గొన్న ఈ పోటీల్లో మనవాళ్లు అద్భుత విజయం సాధించారన్నారు. ఈ పోటీల్లో మిగతా2లో..

# ప్రపంచ పటంపై... తెలంగాణ సంస్కృతి వారసత్వం

### కుతుబ్ షాహీ టూంబ్స్‌ను సందర్శించిన రేవంత్



**హైదరాబాద్ జూలై 28 (నిఘా న్యూస్):** హైదరాబాద్ లోని కుతుబ్‌షాహీ హెరిటేజ్ పార్క్‌లో అగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుతుబ్‌షాహీ టూంబ్స్‌ను రేవంత్, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో కలిసి పరిశీలించారు. ఆ ఆవరణలో రేవంత్ రెడ్డి అక్కడ మొక్క నాటారు. 2013లో మిగతా2లో..




# మరో రెండు రోజుల్లో... లక్షన్నర రుణమాఫీ

### ఆగస్ట్ 2 నుండి 14వ తేదీ వరకు విదేశీ పర్యటన

- కల్వకుర్తి అభివృద్ధికి ఏకంగా 309 కోట్లు
- తాను చదువుకున్న పాఠశాలకు ఐదు కోట్లు
- 10 కోట్లతో ఆమనగల్ లో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్
- 163 కోట్లతో నాలుగు ఆర్ అండ్ బి రహదారులు
- ముచ్చెర్లలో ఆగస్టు 1న స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- నాగర్ కర్నూలులో జైపాల్ రెడ్డి విగ్రహం ఆవిష్కరణ
- పదవులకే వన్నెతెచ్చిన జైపాల్ రెడ్డి
- కల్వకుర్తి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఆగస్టు చివరలో రెండు లక్షల రుణమాఫీ**

**స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపు**





**కల్వకుర్తి జూలై 28 (నిఘా న్యూస్):** నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లులు కురిపించారు. కల్వకుర్తి అభివృద్ధికి ఏకంగా రూ. 309 కోట్లు ప్రకటించారు. తాను చదువుకున్న తాండ్ర పాఠశాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రూ.50 లక్షలు అడిగినట్లు పేర్కొన్న సీఎం రేవంత్ రెడ్డి ఐదు కోట్లు ఇచ్చి ఆ పాఠశాలను అభివృద్ధి చేపిస్తా అని హామీ ఇచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కొట్ర చౌరస్తాలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కల్వకుర్తిలో నిర్వహించిన బహిరంగ మిగతా2లో..

## ప్రాజెక్టుల నిర్మాణానికి... పుష్కలంగా నిధులు

### నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

### అధికారులకు మంత్రి ఉత్తమ్ వార్నింగ్



**హైదరాబాద్ జూలై28 (నిఘా న్యూస్):** పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఇవాళ జల సౌదలో రాష్ట్రంలోని నీటి పారుదల ఉన్నతాధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ. ప్రశాంత్ పాటిల్, ఈఎన్సీ అనిల్ పాల్గొన్నారు. ప్రాధాన్యత ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాజెక్టులలో క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి మిగతా2లో..




## నేడు ఉచిత బస్సుపై చంద్రబాబు సమీక్ష

**అమరావతి జూలై 28 (నిఘా న్యూస్):** ఏపీఎస్ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సులు, రవాణా శాఖలో పలు అంశాలపై రేపు సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించనున్నారు. మహిళలకు ఫ్రీ బస్సు దిశగా అధికారులు కసరత్తు పూర్తి చేశారు. తెలంగాణ, కర్ణాటకలలో మిగతా2లో..

## పెరిగిన ధరలు... క్షీణించిన శాంతి భద్రతలు

### కర్ణాటక ప్రభుత్వంపై మండిపడ్డ నిర్మల



**బెంగళూరు జూలై28 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో ద్రవ్యోల్బణం పెరిగిందని ఆరోపించారు. శాంతి భద్రతలు క్షీణిస్తుండటంపై ఆందోళన వ్యక్తం మిగతా2లో..

## మీడియా ముందు కాదు... అసెంబ్లీలో గొంతు విప్పండి

### అసెంబ్లీలో అడుగు పెట్టకుంటే రాజీనామా చేయండి

### మిమ్మల్ని అసెంబ్లీకి పంపిన ప్రజలు పిచ్చోళ్ళు కాదు

### ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వెళ్తా అనడం జగనన్న అజ్ఞానం

### ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మండిపాటు



**అమరావతి జూలై 28 (నిఘా న్యూస్):** వైకాపా అధ్యక్షుడు జగన్‌పై ఆయన సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతానని అనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ మేరకు జగన్‌ను ఉద్దేశించి సోషల్ మీడియాలో షర్మిల పోస్ట్ చేశారు. సిగ్గు సిగ్గు!! ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతానని అనడం మీ అజ్ఞానానికి నిదర్శనం. ఇంతకుమించిన పిరికితనం మిగతా2లో..



## బోనాల జాతరకు 20 కోట్లు

### భాగ్యలక్ష్మి అమ్మవారికి కోమటిరెడ్డి, భట్టి దంపతుల బోనాలు



**హైదరాబాద్ జూలై 28 (నిఘా న్యూస్):** బోనాల జాతరకు ప్రభుత్వం 20 కోట్లు కేటాయించిందని డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ పాతబస్తీలో లాల్ దర్వాజ బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ భూమి మిగతా2లో..

# సంక్షేమ పథకాలకు ప్రముఖుల పేర్లు

### స్ఫూర్తి ప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాలు హర్షణీయం

### ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**అమరావతి జూలై 28 (నిఘా న్యూస్)** భావి తరాలకు స్ఫూర్తిని అందించే సమాజ సేవకులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం హర్షణీయమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖలో పథకాలను డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌కు అభినందనలు తెలుపుతూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. గత మిగతా2లో..


# కోచింగ్ సెంటర్‌లోకి వరద... ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతి


### నిర్లక్ష్యమే కారణమంటూ విద్యార్థుల ఆందోళన



**న్యూఢిల్లీ జూలై 28 (నిఘా న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో శనివారం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సివిల్స్ సాధించి దేశానికి సేవలందించాలి అనుకున్న ఆ విద్యార్థులను వరద నీరు మృత్యువు రూపంలో కబళించింది. భారీ వర్షాలతో సెంట్రల్ ఢిల్లీ ఓల్డ్ రాజిందర్ నగర్‌లోని ఓ భవనంలో నిర్వహిస్తోన్న రావుస్ సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్ సెల్లార్‌లోకి శనివారం సాయంత్రం వరద పోటెత్తింది. ఈ క్రమంలో అక్కడ లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులు నీట మునిగారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక మిగతా2లో..

# మరో రెండు రోజుల్లో... లక్షన్నర రుణమాఫీ






(మొదటిపేజీ తరువాయి)
సభలో పాల్గొని ప్రసంగించారు. కల్వకుర్తిలో 50 పడకల మెటర్నిటి అండ్ చైల్డ్ ఆసుపత్రికి రూ.22 కోట్లు ప్రభుత్వం ఇవ్వనుంది. దాంతో పాటు ఆమనగల్ లో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కు రూ.10 కోట్లు నిధులు, రూ.163 కోట్ల వ్యయంతో నాలుగు ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. కల్వకుర్తి పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు, ఐదు హైలెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 15 కోట్లు, పంచాయతీ రోడ్లకు రూ.78 కోట్లు, మాడ్గుల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.8.3 కోట్లు కేటాయించనున్నారు. మాడ్గుల మండల కేంద్రంలో భూగర్భ డ్రైనేజీ పనులకు రూ.7.75 కోట్ల నిధులు ఖర్చు పెట్టనుంది తెలంగాణ సర్కార్.

ఈ నెలాఖరు లోపు రూ.1.5 లక్షల రుణమాఫీ

రెండో విడత కింద జూలై 31 లోపు రూ.1.5 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తాను ఆగస్ట్ 2 నుండి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నానని తెలిపారు. విదేశీ పర్యటన ముగించుకుని వచ్చాక.. ఆగస్ట్ నెలలోనే హామీ ఇచ్చినట్లుగా రూ. 2 లక్షల వరకు రైతుల రుణమాఫీ చేస్తామని కల్వకుర్తి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు.

కల్వకుర్తి బహిరంగ సభలో రేవంత్ ఇంకా మాట్లాడుతూ 'ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అన్నట్టు నేను ఎప్పటికీ మీ నల్లమల బిడ్డను. మీ సోదరుడిగానే ఉంటా,నమ్మిన సిద్ధాంతం ప్రకారం జైపాల్ రెడ్డి రాజకీయాలు చేశారు. అధికారంలో ఉన్నా లేకున్నా, చివరి శ్వాస వరకు ప్రజా జీవితంలో ఉన్నారు. జైపాల్ రెడ్డి పదవులకే గౌరవం తెచ్చేలా వ్యవహరించారు. రాజకీయాల్లో విలువలకు ప్రాధాన్యతనిచ్చిన వ్యక్తి జైపాల్ రెడ్డి. కల్వకుర్తి నుంచి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యే అవకాశం చేజారిందని ఆనాడు జైపాల్ రెడ్డి బాధపడ్డారు. జైపాల్ రెడ్డి సూచన మేరకే ఆనాడు తలుపులు మూసి, లైవ్ కట్ చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారు. ఆనాడు సీఎం అభ్యర్థిగా జైపాల్ రెడ్డి పేరు ప్రకటించి ఉంటే 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది.

కాంగ్రెస్ మాట ఇస్తే చేసి తీరుతుంది. చెప్పిన ప్రకారం రైతులకు రుణమాఫీ చేసి తీరుతాం. కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రి, ఆర్ అండ్ బీ రోడ్లు, గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం నిధులు ఇస్తున్నాం. ముచ్చెర్ల ప్రాంతంలో ఆగస్టు 1న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకోబోతున్నాం. అధికారం కోల్పోయిన బాధ బీఆర్ఎస్ నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రతిపక్షం తన బాధ్యత సరిగ్గా నిర్వహించి ఉంటే కనీసం పంచాయతీ ఎన్నికల్లోనైనా ఛాన్స్ ఉంటుంది. కానీ ప్రజలు వారికి అవకాశం ఇవ్వరు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని' ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు.

## విద్యార్థుల మృతిపై రాహుల్ దిగ్భ్రాంతి

### ఇది వ్యవస్థల వైఫల్యం అని వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ జూలై 28 (నిఘా న్యూస్):** పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, భద్రతలేని నిర్మాణం, ప్రభుత్వ సంస్థల బాధ్యతారాహిత్యానికి సామాన్య ప్రజలు మూల్యం చెల్లించాల్సి వస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దిల్లీలో భారీ వర్షాల కారణంగా సివిల్స్ శిక్షణా కేంద్రంలోకి వరద పోటెత్తి ముగ్గురు అభ్యర్థులు మృతిచెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాల పట్ల రాహుల్ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపర్చారు.

ఢిల్లీలోని ఓ భవనం బేస్‌మెంట్‌లో నీరు చేరి పోటీ పరీక్షలకు సిద్ధమవతున్న విద్యార్థులు మృతి చెందడం చాలా దురదృష్టకరం. కొద్దిరోజుల క్రితం వర్షాలకు విద్యుదాఘాతంతో ఓ విద్యార్థి మృతి చెందాడు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ ఘటన వ్యవస్థల సంయుక్త వైఫల్యం. అసురక్షిత నిర్మాణం, పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, సంస్థల బాధ్యతారాహిత్యం వల్ల సామాన్య పౌరులు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. సురక్షితమైన, సౌకర్యవంతమైన జీవితం ప్రతీ పౌరుడి హక్కు. దాన్ని అందించడం ప్రభుత్వాల బాధ్యత" అని రాహుల్ 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. సెంట్రల్ దిల్లీలోని రాజిందర్ నగర్‌లో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద పోటెత్తి సివిల్స్‌కు సన్నద్ధమవుతున్న ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన విషయం తెలిసిందే. దిల్లీ పోలీసులు ఆదివారం కోచింగ్ సెంటర్ యజమాని, సమన్వయకర్తను అదుపులోకి తీసుకున్నారు.

## పెద్దిరెడ్డి పీఏ నివాసంలో ముగిసిన సోదాలు

(మొదటిపేజీ తరువాయి)
గుర్తించారు. పోలీసులు అతడి నివాసం నుంచి నాలుగు పెట్టెల నిండా ఫైళ్లను తరలించినట్టు తెలుస్తోంది. పోలీసులు ఈ సోదాల్లో పలు కీలక పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.

## మన ఆటగాళ్లను ప్రోత్సహించండి

(మొదటిపేజీ తరువాయి)
నాలుగు బంగారు పతకాలు దక్కించుకొన్న విషయం తెలిసిందే. అస్సాంలోని చారాడ్‌దేవ్ మోదమ్‌కు యూనెస్కో వారసత్వ క్షేత్రంగా గుర్తింపు రావడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఈ గౌరవం దక్కించుకున్న 43వ ప్రదేశమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రదేశాన్ని సందర్శించా లన్నారు. ఏ దేశమైనా తమ వారసత్వ సంపదను ముందుకు తీసుకెళితేనే అభివృద్ధి సాధిస్తుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ దిశగా చేసిన ప్రయత్నమే ప్రాజెక్టు పరి అని పేర్కొన్నారు. భారత్ మండపంలో కళాకృతుల్లో దేశ సంస్కృతి ఉట్టి పడుతోందన్నారు. హరియాణాలోని రోహ్‌తక్‌లో 250 మంది మహిళలు బ్లాక్ పెయింటింగ్, డయింగ్‌లో శిక్షణ పొంది జీవితాలను మార్చేసుకున్నారని ప్రధాని కొనియాడారు. దేశ వ్యాప్తంగా ఖద్దర్ విక్రయాలు 400 రెట్లు పెరిగి తొలిసారి రూ.1.5 లక్షల కోట్లను దాటాయన్నారు.

## నేడు ఉచిత బస్సుపై చంద్రబాబు సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)
ఫ్రీ బస్సుల అమలును అధ్యయనం చేసే దిశగా నిర్ణయించే అవకాశం ఉంది. అధ్యయనం అనంతరం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు విధి విధానాలు నిర్ణయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీఎస్ఆర్టీసీలో నిత్యం ప్రయాణించే ప్రయాణికులలో 15 లక్షల వరకూ మహిళలు ఉన్నారు. ఉచిత బస్సు ప్రయణానికి నెలకు రూ. 250 కోట్లు అంచనా. మహిళలకు ఉచిత బస్సు అమలుకు ప్రభుత్వం నెలకు 25 శాతం వరకూ కార్పొరేషన్ కు వదిలేయాలి. మరో రూ. 125 కోట్ల వరకూ నెలకు ఆర్టీసీకే ప్రభుత్వం రీఎంబర్సుమెంటు ఇవ్వాల్సి ఉంటుంది. ఆక్యుపెన్సీ రేషియో పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, రేపటి సీఎం సమీక్షలో మహిళలకు ఉచిత బస్సుపై అన్ని అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.

## ప్రాజెక్టుల నిర్మాణానికి... పుష్కలంగా నిధులు

(మొదటిపేజీ తరువాయి)
పనులు పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యత ప్రాజెక్టులకు నిధుల కొరత ఉండదన్నారు. నీటి పారుదల శాఖ కు నిధుల కేటాయింపులు బాగున్నాయి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పనులు లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేయాలన్నారు. అధికారులకు అప్పగించిన పనులను సకాలంలో పూర్తయేలా చూసే బాధ్యత మీదే అన్నారు. ఎట్టి పరిస్థితులలో పనులు సకాలంలో పూర్తి కావాల్సిందే పనులు మంచిగా పూర్తి చేసిన వారిని గుర్తిస్తామని, పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. కమిట్మెంట్, సిన్సియర్టీ తప్పకుండా ఉండాలని తెలిపారు. ప్రాజెక్టు పనులలో ఆలస్యం చేసే కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పనులు బాధ్యతగా చేయాలి పనులు సకాలంలో పూర్తి కావాల్సిందే. నిబంధనలకు అనుగుణంగా పనులు జరగాలననారు. ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చే విజ్ఞప్తలను వెంటవెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రజా ధనం అత్యంత విలువైనది, ప్రతి పైసా చాలా జాగ్రత్తగా వ్యయం చేయాలని అన్నారు. ఉన్న అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా పనులు చేయకుండా క్రమశిక్షణగా పనులు చేసి టార్గెట్ పూర్తి చేయాలన్నారు.

## పెరిగిన ధరలు... క్షీణించిన శాంతి భద్రతలు

(మొదటిపేజీ తరువాయి)



చేశారు. కేంద్ర ప్రభుత్వ కారణంగా కర్ణాటకకు అన్యాయం జరిగిందని సీఎం సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలపై సీతారామన్ తాజాగా స్పందించారు.

ఇంధనం, పాలు, స్టాంప్ డ్యూటీ ధరలను పెంచడంతో పాటు మూల ధన వ్యయం తక్కువ ఉండడం వల్లే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. "జాతీయ సగటు కంటే కాంగ్రెస్ నేతృత్వంలో కర్ణాటకలో ద్రవ్యోల్బణం పెరిగి పోయింది. జూన్ 2023- జూన్ 2024 మధ్య ద్రవ్యోల్బణం జాతీయ సగటు 5.4శాతంగా ఉంటే, కర్ణాటకలో మాత్రం అది 6.1శాతంగా ఉందని మీడియా సమావేశంలో వెల్లడించారు.

భాజపా, కాంగ్రెస్ పాలనల మధ్య వ్యత్యాసాలను వివరిస్తూ విమర్శలు గుప్పించారు. జూన్ 2022- మే 2023 మధ్య కాలంలో కర్ణాటకలో ద్రవోల్బణం జాతీయ సగటు (6 శాతం) కంటే తక్కువగా (5.39 శాతం) ఉంది కానీ, కాంగ్రెస్ హయాంలో విపరీతంగా పెరిగిపోయిందన్నారు. "రెవెన్యూ లోటు చాలా ఎక్కువగా ఉంది. మూలధన వ్యయం జరగట్లేదు. క్యాపిటల్ కోసం వెచ్చించకపోతే రాష్ట్రంలో ఉపాధి కల్పన కష్టమే. నిరుద్యోగ సమస్య పెరిగేందుకు దారి తీసే అవకాశం ఉందని హెచ్చరించారు.

## ప్రపంచ పటంపై... తెలంగాణ సంస్కృతి వారసత్వం

(మొదటిపేజీ తరువాయి)
కుతుబ్‌షాహీ వారసత్వ సంపద పరిరక్షణ ప్రాజెక్టును అగాఖాన్ ఫౌండేషన్ చేపట్టింది. తెలంగాణ సాంస్కృతిక శాఖతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. తాజాగా ఆ కార్యక్రమ ముగింపు నేడు జరిగింది.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "తెలంగాణ ప్రభుత్వం, ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ ఆధ్వర్యంలో జరుగుతున్న పునరుద్ధరణ ప్రాజెక్ట్ ముగింపు కార్యక్రమంలో మీ అందరితో కలిసి పాల్గొనడం నాకు ఆనందంతో పాటు గౌరవంగా ఉంది. వేల సంవత్సరాల నాటి చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలతో నిండిన తెలంగాణ కు మీలో ప్రతి ఒక్కరికి స్వాగతం. శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్ షాహీలు ఇతరులు ఈ ప్రాంతాన్ని పాలించారు. ప్రతి ఒక్కరు వారి ప్రత్యేకమైన సాంస్కృతిక ముద్రను వేశారు. చార్మినార్, గోల్కొండ కోట, కుతుబ్‌షాహి సమాధులు, పైగా సమాధులు, వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, అలంపూర్ దేవాలయాలు వంటివి వాస్తు అద్భుతాలకు




తెలంగాణ నిలయంగా ఉంది.

శతాబ్దాలుగా హైదరాబాద్ 'గంగా-జమునా తెహజీబ్'గా పిలుస్తూ బహుళ జాతులు, సంస్కృతుల సామరస్యాన్ని, సహజీవనాన్ని చూసింది. కుతుబ్ షాహీ హెరిటేజ్ పార్క్ , సెవెన్ టూంబ్స్ ఔట్స్ షాహిన్ రాజవంశం నిర్మాణ నైపుణ్యానికి , సాంస్కృతిక గొప్పతనానికి నిదర్శనంగా నిలుస్తాయి. మన ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడటంతో పాటు ప్రపంచ పటంలో సగర్వంగా ఉంచుతుంది. యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ వారసత్వ ప్రదేశం రామప్ప దేవాలయానికి తెలంగాణ గర్వకారణం. 2013లో ఎంఓయూతో ప్రారంభించి,100 కంటే ఎక్కువ స్మారక చిహ్నాల పరిరక్షణతో పాటు 106 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన ఈ కార్యక్రమం అతిపెద్ద పరిరక్షణ ప్రయత్నానికి నిదర్శనం. ఆఘాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ సహకారానికి , ఉదారతకు తెలంగాణ ప్రభుత్వం , హైదరాబాద్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను ఈ సందర్భంగా హాజరైన విశిష్ట అతిథులందరికీ, ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్ కి ధన్యవాదాలని రేవంత్ రెడ్డి అన్నారు.

## కోచింగ్ సెంటర్‌లోకి వరద... ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతి

(మొదటిపేజీ తరువాయి)
సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ముగ్గురు విద్యార్థుల మృతదేహాలు వెలికితీశారు. అనంతరం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రాత్రి 7 గంటల ప్రాంతంలో తమకు స్టడీ సెంటర్ నీట మునిగినట్లు ఫోన్ వచ్చిందని అగ్ని మాపక విభాగం అధికారులు తెలిపారు. వెంటనే ఐదు అగ్నిమాపక యంత్రాలతో అక్కడికి వెళ్లామని భవనం అడుగు భాగం పూర్తిగా జలమయమైందని చెప్పారు. ముగ్గురు విద్యార్థుల మృతదేహాలను వెలికి తీశారు. మృతులు తానియా సోని (25), శ్రేయా యాదవ్ (25), నెవిన్ డాల్విన్ (28)గా గుర్తించారు. వీరు తెలంగాణ, కేరళ, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారని తెలుస్తోంది.

### విద్యార్థుల ఆందోళన

మరోవైపు, ఈ ఘటనకు నిరసనగా కోచింగ్ సెంటర్ వద్ద విద్యార్థులు ఆదివారం ఆందోళనకు దిగారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ స్నేహితులు ప్రాణాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉందని 12 రోజుల క్రితమే కౌన్సిలర్‌కు తెలిపినా చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని మండిపడ్డారు. దీనిపై కౌన్సిలర్, ప్రభుత్వం యంత్రాంగం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అటు, స్టడీ సర్కిల్ యజమాని, కోఆర్డినేటర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### స్వాతీ మాలీవాల్‌కు నిరసన సెగ

ఆప్ ఎంపీ స్వాతి మాలీవాల్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా అధికారులు ఇక్కడకు రాలేదని మండిపడ్డారు. నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని మండిపడ్డారు. అయితే, ఆమెను విద్యార్థులు అడ్డుకున్నారు. దీన్ని రాజకీయం చెయ్యొద్దని స్వాతీ మాలీవాల్




గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు.

### నిర్లక్ష్యమే కారణమా..?

ఘటనకు నిర్లక్ష్యమే కారణమంటూ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. '10 నిమిషాల్లో బేస్మెంట్ నిండి పోయింది. సాయంత్రం ఎన్ డి ఎం ఏ కు కాల్ చేశాం. వారు చాలాసేపటి తర్వాత వచ్చారు. అప్పటికే నా సహచరులు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు ఆస్పత్రిలో చేరారు. ఈ భయానక ప్రమాదం నుంచి బయటపడిన వారిలో నేనూ ఒకడిని' అంటూ ఓ అభ్యర్థి తెలిపారు.

## సంక్షేమ పథకాలకు ప్రముఖుల పేర్లు

(మొదటిపేజీ తరువాయి)
ప్రభుత్వ పాలనలో అన్ని పథకాలకు ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకొన్నారని అన్నారు. ఆ దుస్సంప్ర దాయానికి మంగళంపాడి విద్యార్థులలో స్ఫూర్తిని కలిగించే వారి పేర్లతో పథకాలు అమలు మంచి పరిణామ మన్నారు.

పాఠశాల విద్యార్థులకు ఇచ్చే విద్యా కానుక ద్వారా యూనిఫాం, పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్స్ లాంటివి ఇస్తున్నారు. ఈ పథకాన్ని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో అమలు చేయడం సముచితమన్నారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, ఆంధ్రా విశ్వవిద్యాలయానికి ఉప కులపతిగా, భారత తొలి ఉప రాష్ట్రపతిగా, 2వ రాష్ట్రపతిగా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం రేపటి పౌరులకు మార్గ నిర్దేశనం చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సైతం గత ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకున్నారని ఇందుకు భిన్నంగా- 'అపర అన్నపూర్ణ' డొక్కా సీతమ్మ పేరును ఈ పథకానికి పెట్టడాన్ని ప్రతి ఒక్కరం స్వాగతించాలని ఆయన అన్నారు. ఏ వేళలో అయినా కడుపు నిండా అన్నంపెట్టి ఆకలి తీర్చిన దానశీలి డొక్కా సీతమ్మ అంటూ గుర్తు చేసుకున్నారు. వారి దయాగుణం, సేవాభావం విద్యార్థులకు తెలియ చేయడం ద్వారా ఆ సద్గుణాలు అలవడు తాయన్నారు.

మన దేశపు మిస్సైల్ మ్యాన్ డా.అబ్దుల్ కలాం పేరుతో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం ద్వారా యువతలో నూతనోత్తేజాన్ని కలిగిస్తుందన్నారు. పేద కుటుంబంలో పుట్టిన కలాం ఎన్నో ఆటుపోట్ల నడుమ విద్యాభ్యాసం సాగించి శాస్త్రవేత్తగా ఎన్నో విజయాలు అందుకొన్నారు. తదనంతరం రాష్ట్రపతిగా ఆదర్శవంతంగా బాధ్యతలు నిర్వర్తించారు. కలాం జీవన ప్రస్థానం నవతరంలో స్ఫూర్తిని కలిగిస్తుందని పవన్ స్పష్టం చేశారు. మహనీయుల పేర్లతో పథకాలు అమలు చేయడం ద్వారా వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకొంటారని ఆ మహనీయుల దివ్యాశీసులు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉంటాయన్నారు.

ఏపీ ప్రభుత్వం పలు పథకాల పేర్లను మార్చిన సంగతి తెలిసిందే. విద్యా వ్యవస్థలోని పలు పథకాలకు గత ప్రభుత్వం పెట్టిన పేర్లను తొలగించింది. ఇందుకు సంబంధించిన ప్రకటనను ఏపీ మంత్రి నారా లోకేష్ తన ట్విట్టర్ ద్వారా తెలిపారు. రాష్ట్రంలో విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దాలని పలు పథకాలకు కొత్త పేర్లు పెడుతున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. జగనన్న అమ్మఒడి స్థానంలో తల్లికి వందనం జగనన్న విద్యా కానుక స్థానంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర జగనన్న గోరుముద్ద స్థానంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం 'మన బడి నాడు-నేడు' స్థానంలో 'మన బడి-మన భవిష్యత్తు' పేర్లను ఖరారు చేశారు. స్వేచ్ఛ పథకం స్థానంలో 'బాలికా రక్ష'.. జగనన్న ఆణిముత్యాలు స్థానంలో అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం పేర్లను ఖరారు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

## మీడియా ముందు కాదు... అసెంబ్లీలో గొంతు విప్పండి



(మొదటిపేజీ తరువాయి)
చేతకానితనం, అహంకారం ఎక్కడా కనబడదు. మోసం చేయడం మీకు కొత్తేమీ కాదు. కానీ.. మిమ్మల్ని ఎన్నుకుని, అసెంబ్లీకి పంపిన ప్రజలను ఇలా వెర్రిగా, వింతగా మోసం చేయడం ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లింది. అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజాస్వామ్యాన్ని హేళన చేయడం దివాళాకోరుతనం. ఎమ్మెల్యేగా గెలిచింది చట్టసభల్లో ప్రజల గొంతుక అవ్వడానికా మీడియా ముందు సొంత డబ్బా కొట్టుకోవడానికా? ఐదేళ్ల పాలనంతా అవినీతి, దోపిడీ రాష్ట్రాన్ని మీరు అప్పుల కుప్ప చేసి పెట్టారని నిండు సభలో అధికార పక్షం శ్వేతపత్రాలు విడుదల చేస్తోంది. మీరు మాత్రం ప్యాలెస్‌లో తాపీగా కూర్చుని మీడియా మీట్‌లు పెడుతున్నారు. ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేను చేసింది ఇందుకు కాదు. మీ పాలనపై విమర్శలకు అసెంబ్లీలో ఆన్ రికార్డు సమాధానం ఇచ్చుకునే బాధ్యత మీది కాదా? ప్రజలకు అన్యాయం జరిగితే అధికార పక్షాన్ని ఫ్లోర్ ఆఫ్ ది హౌస్లో ప్రశ్నించే బాధ్యత మీది కాదా అసెంబ్లీకి పోనని చెప్పే మీరు ప్రతిపక్ష హోదాకే కాదు, ఎమ్మెల్యే హోదాకు కూడా అనర్హులు. వెంటనే ఆ పదవికి రాజీనామా చేయండి.

బడికి పోను అనే విద్యార్థికి టీసీ ఇచ్చి ఇంటికి పంపిస్తారు. ఆఫీసుకు పోననే పనిదొంగను వెంటనే పనిలోంచి తీసేస్తారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, అసెంబ్లీకి పోను అంటూ గౌరవ సభను అవమానించిన వాళ్లకు ఎమ్మెల్యేగా ఉండే అర్హత లేదు. ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లనపుడు మీరు ఆఫ్రికా అడవులకు పోతారో అంటార్కిటికా మంచులోకే పోతారో ఎవరికి కావాలి, అసెంబ్లీకి పోని జగన్ అండ్ కో తక్షణం ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అని షర్మిల పేర్కొన్నారు.

## బోనాల జాతరకు 20 కోట్లు



(మొదటిపేజీ తరువాయి)
పుత్రుల పండుగ అని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని కోరే పండుగ అన్నారు. నగర ప్రజలను కాపాడుతున్న లాల్ దర్వాజ్ మహంకాళి అమ్మవారు అని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ప్రభుత్వం సమకూర్చిందని తెలిపారు. బోనాల జాతరకు ప్రభుత్వం 20 కోట్లు కేటాయించిందని భట్టి తెలిపారు. 10 వేల కోట్లు హైదరాబాద్ నగర అభివృద్ధి కి కేటాయించిందని అన్నారు. నగర అభివృద్ధికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రత లకు ఎలాంటి విఘాతం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించామన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామని తెలిపారు. అన్ని విభాగలకు, దేవాలయ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

మరోవైపు హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఆదివారం బోనాలతో సందడి నెలకొంది. లాల్‌దర్వాజ బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. పాతబస్తీలోనూ పండుగలు కొనసాగుతున్నాయి. చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరికీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. అమ్మవారు కరోనా లాంటి కరోనా బారి నుంచి ప్రజలందరినీ కాపాడాలన్నారు. గతేడాది వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులంతా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈసారి అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురవాలని అన్నారు.

# తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ



(మొదటిపేజీ తరువాయి)
మరో చోటుకు బదిలీ చేసింది. త్రిపుర మాజీ డిప్యూటీ సీఎం జిష్ణుదేవ్ శర్మ (66) తెలంగాణ నూతన గవ్నరర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తోన్న సీపీ రాధాకృష్ణన్‌ను మహారాష్ట్ర గవర్నర్‌గా నియమించింది.

### జిష్ణుదేవ్ శర్మ నేపథ్యం

రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ వర్మ 1957, ఆగస్ట్ 15న జన్మించారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. 2018 - 23 మధ్య త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు.

### 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

ఝార్ఖండ్ గవర్నర్‌గా పని చేస్తూ తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తోన్న సీపీ రాధాకృష్ణన్‌ను కేంద్రం మహారాష్ట్రకు బదిలీ చేసింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న రమేష్ బైస్‌ను తప్పించింది. రాజస్థాన్ బీజేపీ సీనియర్ నేత ఓం ప్రకాశ్ మాథుర్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమించింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న లక్షణ్ ప్రసాద్ ఆచార్య అస్సాం గవర్నర్‌గా బదిలీ అయ్యారు. ఆయనకు మణిపూర్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, ప్రస్తుతం మణిపూర్ గవర్నర్‌గా ఉన్న అనసూయ ఉయికేను తప్పించింది.

అలాగే, రాజస్థాన్ గవర్నర్‌గా మహారాష్ట్ర మాజీ స్పీకర్ హరిభావ్ కిషన్‌రావ్ బాగ్డే నియమితులయ్యారు. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న సీనియర్ నేత కల్‌రాజ్ మిశ్రాను తప్పించారు. యూపీకి చెందిన కేంద్ర మాజీ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ఝార్ఖడ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈయన బరేలీ నుంచి వరుసగా 1989 నుంచి వరుసగా 2019 వరకూ (2009 - 2014 వరకూ మినహాయించి) గెలుపొందుతూ వచ్చారు. తెలంగాణ బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డిని త్రిపుర గవర్నర్‌గా నియమించింది.

ఛత్తీస్‌గఢ్ ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పదవీ కాలం పూర్తి కాగా అస్సాం మాజీ ఎంపీ రమెన్ డేకాను ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమించింది.

కర్ణాటక మాజీ మంత్రి సీహెచ్ విజయశంకర్ మేఘాలయ గవర్నర్‌గా నియమించింది. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న ఫగు చౌహాన్‌ను తప్పించింది. అస్సాం గవర్నర్‌గా గులాబ్ చంద్ కటిరాయను పంజాబ్ గవర్నర్‌గా, కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. కాగా, ఇప్పటివరకూ ఈ బాధ్యతలు నిర్వహించిన పంజాబ్ గవర్నర్ బన్వారీలాల్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కె.కైలాసనాథన్ నియమితులయ్యారు. ఈయన 1979వ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రధాని మోదీ గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. ఆ తర్వాత వచ్చిన సీఎంలకూ ఆయన ప్రధాన ముఖ్య కార్యదర్శిగానూ వ్యవహరించారు. మొత్తం 11 సార్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈయన పదవీ కాలాన్ని పొడిగించగా ఈ ఏడాది జూన్ 30తో పదవీకాలం పూర్తైంది. తాజాగా, ఆయన్ను పుదుచ్చేరి గవర్నర్‌గా నియమించింది.

## ఆగస్టు 4న..
## ఉప్పల్లో పోచమ్మ బోనాలు
### ఆలయ చైర్మన్ మేకల శివారెడ్డి, బిక్కుమళ్ళ అంజయ్య గుప్తా



**ఉప్పల్, జూలై 28 (నిఘా న్యూస్):** వచ్చే నెల ఆగస్టు 4వ తేదీ ఆదివారం శ్రీ శ్రీ పోచమ్మ బోనాలు నిర్వహించాలని నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మేకల శివారెడ్డితెలిపారు. ఉప్పల్ ప్రజలు బోనాల జాతరలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆరోజు ఆలయంలో ప్రత్యేక పూజలు ఉంటాయని వివరించారు. పోచమ్మ బోనాల సందర్భంగా ఆలయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు దుబ్బ నరసింహారెడ్డి, గుమిడేల్లి నారాయణ, సల్ల వీరారెడ్డి, అంజయ్య గుప్తా సల్ల రాజిరెడ్డి, జెట్ట జ్ఞానేశ్వర్, పోగుల దయాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో బోనాల సందడి



**నాచారం, జూలై 28 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ లో బోనాలు సంబరాలు వైభవంగా జరుపుకున్నారు. ప్రతి ఏడాది లాగానే ఆషాడ మాస బోనాలు జరిగాయి. నాచారంలో పోచమ్మ ,మైసమ్మ, బంగారు మైసమ్మ, ఎల్లమ్మ ఆలయాలలో ప్రత్యేకమైన పూజలు బెల్లం సాకతో అమ్మవారికి నైవేద్యం పెట్టారు. డప్పుల చప్పట్లతో బోనాలు ఇంటింటా జరుపుకున్నారు. ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. నాచారం, రాఘవేంద్ర నగర్, బాబా నగర్, ఎర్రగుంట, ప్రాంతాలలో గుడులలో పోలీస్ సిబ్బంది ఎలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఆలయాలలో అన్ని సౌకర్యాలతో పాటు వచ్చే భక్తులకు బోనంలో అమ్మవారికి నైవేద్యం సమర్పించుకొని తీర్థ ప్రసాదాలు తీసుకుని మొక్కులు చెల్లించుకుంటున్నామని అన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి పరామర్శ



**వనపర్తి, జులై 28 (నిఘా న్యూస్):** గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జనుంపల్లి గోపాల్ రెడ్డి ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి వారి కుమారుడు రాధాకృష్ణా రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారిని ధైర్యంగా ఉండాలని, భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు తిరుపతి యాదవ్, మతీన్ అహ్మద్, సుధాకర్ రెడ్డి, రాజేష్ గౌడ్, వర్నె రాజు, చిట్యాల రాము, గద్దె రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో పూజలు నిర్వహించిన హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 28 (నిఘా న్యూస్):** తెలంగాణ ఆషాడ బోనాల పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ దుండిగల్ మున్సిపాలిటీలోని పలు ఆలయాలకు ముఖ్యఅతిథిగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ బండలో వైభవంగా బోనాలు



**కూకట్ పల్లి, జూలై 28 (నిఘా న్యూస్):** బోనాల ఉత్సవాల సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండలోని భక్తులు, స్థానిక మహిళలే కాకుండా మహాత్మాగాంధీ నగర్ కి చెందిన బిందు గౌడ్, స్నేహ గౌడ్, శ్వేత గౌడ్ అనే విద్యార్థినులు కుటుంబ సమేతంగా బోనం సమర్పించి సందడి చేసారు. తెలంగాణ సంస్కృతి ఒట్టిపడేలా అమ్మాయిలు బోనమెత్తి డప్పు దరువులతో ఊరేగింపుగా కనక దుర్గ ఆలయానికి వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించిన దృశ్యాలు స్థానికులను అబ్బురపరచాయి.

# షూటింగ్ బాల్ అభివృద్ధికి కృషి





## నవనంది విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్

**నంద్యాల, జూలై 28 (నిఘా న్యూస్):** జిల్లాలో షూటింగ్ బాల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నవనంది విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ తెలిపారు. నంద్యాల పట్టణంలోని ఎస్ పి జి క్రీడ ఆవరణలో జరిగిన నంద్యాల జిల్లా అంతర్ పాఠశాలల షూటింగ్ బాల్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని క్రీడలకు కులమత బేధాలు ఉండవని క్రీడల వల్ల ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు. కొత్త క్రీడ అయినప్పటికీ జిల్లాలో జరిగిన అభివృద్ధి లా కొనసాగుతుందని క్రీడను విస్తృత పరిచేందుకు తనవంతు కృషి చేస్తానని త్వరలో నందికొట్కూరు లోని నవనంది పాఠశాలలో రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తాను స్కూల్ గేమ్స్ సెక్రటరీ గాను ప్రభుత్వ ఉపాధ్యాయుడు గాను పనిచేసిన అనుభవం ఉందని ప్రస్తుతానికి క్రీడలకు సహకరించేందుకు ఒక విద్యా సంస్థను స్థాపించి ముందుకు కొనసాగుతున్నానని తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు క్రీడాకారులను ఉద్దేశించే ప్రసంగిస్తూ నంద్యాల జిల్లాలో షూటింగ్ బాల్ క్రీడను అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసేలా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. బాలుర విభాగంలో జ్యోతి విద్యానికేతన్ (కోయిలకుంట్ల), ద్వితీయ స్థానంలో సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల (జూపాడు బంగ్లా) తృతీయ స్థానంలో నవనంది పబ్లిక్ స్కూల్ (నందికొట్కూరు) సాధించగా బాలికల విభాగంలో విజేతలుగా సాంఘిక సంక్షేమ పాఠశాల (ఆళ్లగడ్డ) సాధించగా ద్వితీయ స్థానంలో సాంఘిక సంక్షేమ పాఠశాల (డోన్) నిలవగా తృతీయ స్థానంలో సెయింట్ జోసెఫ్ పాఠశాల (కోయిలకుంట్ల) సాధించినట్లు తెలిపారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి రాబోయే పోటీలలో మరింత రాణించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు, నంద్యాల జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి, షూటింగ్ బాల్ కోచ్ మల్లికార్జున వ్యాయామ ఉపాధ్యాయులు ఓబన్న, పుల్లయ్య, హర్షవర్ధన్, ఓబులయ్య, సిద్ధార్థ రాజ్, మహమ్మద్, ఓబులేష్, రాజేశ్వరి, శశికళ, ఏసేపు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో ఘనంగా బోనాల జాతర



**రామంతాపూర్, జూలై 28 (నిఘా న్యూస్):** ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్, నాచారం, మీర్పేట్ హెచ్ బి కాలనీ ఏ ఎస్ రావు నగర్ ,చెర్లపల్లి కాప్రా డివిజన్ లోని పలు దేవాలయలో అమ్మవారిని దర్శించుకొని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి సీతారాం రెడ్డి పెద్ది శ్రీనివాస్ నాచారం మహంకాళి దేవాలయ చైర్మెన్ కృష్ణ రెడ్డి చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి రాజి రెడ్డి పాకాల రాజు అల్లూరయ్య ,డివిజన్ అధ్యక్షులు అంజన్న నాగశేషు శ్రీకాంత్ రెడ్డి, సింగి రెడ్డి వెంకట్ రెడ్డి, గోపాల్ యాదవ్ మహేష్ యాదవ్ నెమలికొండ సునీల్ రెడ్డి, పవన్, నాగరాజ్, అనిల్ ఆజీజ్ శ్రీకాంత్ రెడ్డి భూపాల్ రెడ్డి, సురేష్, కిషోర్, ప్రవీణ్ కుమార్ విట్టల్ లింగం, సంతోష్ రెడ్డి, నర్సింహా పూర్ణ యాదవ్, అనిల్ గుప్తా రాకేష్ యాదవ్ ఈశ్వర్ యాదవ్ ఉదయ్, జెమిని, సుబ్బు ఉమ, పుణిమ, రమేష్ కుమార్, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్, పాపోజి ప్రవీణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు చేయూత నిస్తున్న మానవత స్వచ్ఛంద సంస్థ




**పామర్రు, జూలై 28 (నిఘా న్యూస్):** కూచిపూడి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ శాఖ నూతన కార్యవర్గ నెల ఆఖరి సమావేశం ఆదివారం కూచిపూడి సిద్ధేంద్ర ఓరియంటల్ జడ్పీ స్కూల్ నందు జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెంట్రల్ కమిటీ కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మానవత ఒక ప్రతిష్టాత్మంగా తీసుకోని మొవ్వ మండలంలో స్వర్గస్తులైన 222 మందికి మార్చురీ ఫ్రీజర్ బాక్స్ లు ఉచితంగా ఇచ్చి. ఆపదలో బ్లడ్ కావలసిన వారికి బ్లడ్ ఇచ్చి ఎవరూ లేనటువంటి నిర్భాగ్యులు స్వర్గస్తులైన ఇద్దరికి ఒక్కొక్కరికి మట్టి ఖర్చులు ఇచ్చినట్లు వివరించారు. నిరుపేదలకు దుప్పట్లు భోజనాలు పంపిణీ చేసి కష్టంలో ఉన్న అన్ని వర్గాల వారికి అండగా మానవత సంస్థ ఉన్నదని, ప్రజలకు సహాయ సహకారాలు అందించిన కూచిపూడి మానవత యూనిట్ కు అభినందనలు తెలిపారు.నూతన యూనిట్ సభ్యులకు సభ్యత్వ పుస్తకాలు నూతన యూనిట్ సభ్యులందరికీ అందించి అక్టోబర్31నాటికి 300 నుంచి 500 కు సభ్యత్వాలు పూర్తిచేయాలని అధ్యక్షుడు తాళ్లూరు మోహన్ కుమార్ కార్యవర్గ సభ్యులకు తెలిపారు. ఈ యూనిట్ అన్ని విషయాల్లో ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో కృష్ణా జిల్లా కార్యదర్శి శీతాల ప్రసాద్, చైర్మన్ పిట్టు శ్రీనివాసరావు, అధ్యక్షుడు తాళ్లూరీ మోహన్ కుమార్, కార్యదర్శి పోలన అశోక్ కుమార్, భాగవతుల ఆంజనేయులు, పసుమర్తి శ్రీలక్ష్మి, డైరెక్టర్స్ పాగోలు రమేష్ బాబు, అగ్నిహోత్రం రామాచంద్ర చార్యులు, కంచర్ల మంత్రయ్య, తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# అమరుల ఆశయ సాధనకు పోరాటం




**నివాళులర్పించిన పువ్వాడ, బాగం, పోటు తదితరులు**

**ఖమ్మం, జులై 28 (నిఘా న్యూస్):** ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాడి అమరులైన వారి ఆశయ సాధనకు పోరాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఎర్రజెండా నేతృత్వంలో ప్రజల కోసం పనిచేసి అమరులైన వారు ధన్యులని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా నాయకులు, రైతు సంఘం నాయకులు బాల నాగేందర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సభ ఆదివారం ఖమ్మం రోటరీ నగర్ లోని సిటీ ఫంక్షన్ హాల్లో జరిగింది.చింతకాని మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన ప్రథమ వర్ధంతి సభలో కూనంనేని మాట్లాడుతూ, బాల నాగేందర్రెడ్డి సిపిఐ జిల్లా నాయకునిగా, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా పనిచేశారని, నిస్వార్ధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారన్నారు. సమస్యల పట్ల అవగాహన కలిగి వాటి పరిష్కారానికి కృషి చేసే నాయకునిగా పేరొందిన నాగేందర్రెడ్డి క్యాన్సర్ బారినపడి మరణించడం అత్యంత బాధాకరమని కూనంనేని తెలిపారు.తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగా జీవించడంతో పాటు ఆశయాలకు అంకితమై పనిచేశారన్నారు. ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రజా ఉద్యమాలను నిర్మించడమే నాగేందర్ రెడ్డికి సరైన నివాళి అన్నారు. సభకు ముందు నాగేందర్రెడ్డి చిత్ర పటానికి సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్సి, ఎంఎల్ఎ పువ్వాడ నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి. యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా నాయకులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, పోటు కళావతి, తాటి నిర్మల, మల్లేష్, గాంధీ, ఏసు, రవి, మహేష్, నాగేందర్రెడ్డి కుమారుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



బోనాల పండుగ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పి అండ్ టి కాలనీలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మేయర్ వెంకట్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు జావీద్ ఖాన్, మల్లం వెంకటేష్ గౌడ్, జక్క సుధాకర్ రెడ్డి,విజయ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.
*-పీర్జాదిగూడ జూలై 28 (నిఘా న్యూస్):*

## అమ్మవారికి కార్పొరేటర్ బోనం



**చిలుకా నగర్, జులై 28 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా కుటుంబ సమేతంగా ఆషాడ బోనాల పండుగను పురస్కరించుకొని డివిజన్ లోని బ్యాంక్ కాలనీ అమ్మవారి ఆలయంలో కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా మాట్లాడుతూ అమ్మవారికి బోనం సమర్పించి చిల్కానగర్ డివిజన్ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతోటి ఉండాలని కోరారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వాణి శ్రీకాంత్ లావణ్య, సౌగంద్ కుమార్ గౌతమ్ సాయి రామకృష్ణ, శ్రీ చరణ్, సాయి అక్షయ్, సమీక్ష, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, చేర్యాల శ్రీనివాస్, కోకొండ జగన్, బింగి శ్రీనివాస్, ముద్దమ్ శ్రీనివాస్ యాదవ్, బాలు గౌడ్, బంటి గౌడ్, మార్క శీను, గణేష్, మహమూద్, బ్యాంకు కాలనీ ఆలయ కమిటీ సభ్యులు మనోజ్ శ్రీనివాస్ శేఖర్ వెంకటేశం గుప్తా విజయ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలు గిరిబాబు పూజలు




**రామంతపూర్, జూలై 28 (నిఘా న్యూస్):** రామంతపూర్ బోనాల పండుగ సందర్భంగా రామంతపూర్ మహంకాళి అమ్మవారు, నేతాజీనగర్ నల్ల పోచమ్మ అమ్మవార్ల దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేసిన రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తవిడబోయిన గిరిబాబు దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు గిరిబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, కాయ ఉపేందర్, సత్య నగర్ కృష్ణ నేతాజీ నగర్ నాగులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్



**రామంతాపూర్, జూలై 28 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్లో ఆదివారం బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బోనాల జాతర సందర్భంగా కామాక్షి పురం శ్రీ నల్ల పోచమ్మ శ్రీ రేణుక దేవతల ఆలయంలో అమ్మవారిని రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. దేవాలయ కమిటీ, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది,

## వైభవంగా తూప్రాన్ లో బోనాలు





**తూప్రాన్, జూలై 28 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో విద్యుత్ కాంతులతో రంగుల రాట్నంతో బోనాల ఉత్సవాలను మున్సిపల్ ప్రజలు ఆదివారం నిర్వహించారు. వీధి వీధినా వాడ వాడన ఎక్కడ చూసినా మహిళలు అమ్మవారి బోనాలను ఆవిష్కరించుకొని శివశక్తుల పూనకాలతో పోతరాజుల విన్యాసాలతో పలహారం బండ్ల ఊరేగింపులతో డప్పు చప్పులతో డీజే శబ్దాలతో దేవాలయ ప్రాంగణం ఉగ్రూతలూగింది. మహంకాళి దేవాలయ ప్రాంగణంలో అమ్మవారి ఎదుట తీసుకొనివచ్చిన అమ్మ స్వరూపమైన బోనాలను ప్రతిష్టించి అమ్మవారి అనుగ్రహాన్ని పొందారు. వేద బ్రాహ్మణులు వేద శాస్త్ర పద్ధతుల్లో ప్రతిష్టించి, భక్తులకు అమ్మవారి దీవెనలు అందించారు.

## అత్తాపూర్ లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పూజలు



**అత్తాపూర్, జులై 28 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ గ్రామంలో బోనాలు గంగాల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. దేవాలయ కమిటీ సభ్యులు కొండను శాలువాతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కొండ అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు. రాజకీయాలకీ అతీతంగా పాల్గొన్న నేతలు భక్తులు స్థానికైలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెట్టు పైనుండి పడి మరణించిన గీత కార్మికుడికి సాయం



**కరీంనగర్, జూలై 28 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామము లో మాచర్ల నాగేశ్వర్ గౌడ్ వృత్తి రీత్యా తాటి చెట్టు మీద నుండి పడి మరణించిన వారి కుటుంబాన్ని సర్వాయి పాపన్న గీతా కార్మిక సంగం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యం శంకర్ గౌడ్ మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించే యజమాని చనిపోవడం చాలా బాధాకరం అని ప్రభుత్వం వారిని ఆదుకొని 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాగేశ్వర్ గౌడ్ తాడిచెట్టు ఎక్కి కళ్ళు గీస్తేనే వారి కుటుంబం గడిచేదని వారి మరణంతో కుటుంబం వీధిన పడ్డదని, కుటుంబానికి పెద్దదిక్కు మరణించడం జరిగిందని వెంటనే ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లు గౌడ్, సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం వీణవంక మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్, జమ్మికుంట అధ్యక్షుడు పూదరి విజయ్ గౌడ్, ఇల్లంతకుంట అధ్యక్షుడు మోటపోతుల దేవేందర్ గౌడ్, పైడిపల్లి వీరస్వామి గౌడ్,ఓల్లాల సాంబయ్య గౌడ్. కందాల ఐలయ్య గౌడ్ పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్ సీ నగర్ లో బోనాల వేడుకలు



**ఘట్ కేసర్, జులై 28 (నిఘా న్యూస్):** తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ వేడుకలు ఎన్ ఎఫ్ సీ నగర్ లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఎన్ ఎఫ్ సీ నగర్ లోని కొండగట్టుపై వెలసి భక్తులు కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పు దైవాలుగా ప్రసిద్ధిగాంచిన గ్రామ దేవతలు శ్రీ చిత్తారమ్మ, శ్రీ పోచమ్మ అమ్మవార్ల ఆలయాల వద్ద భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. శివ సత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాల మధ్య మహిళలు బోనాలు ఎత్తుకొని ర్యాలీగా వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. ఈ సందర్భంగా ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ పావని యాదవ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవార్ల ఆలయాలకు వెళ్లేందుకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని భక్తులు ప్రజాప్రతినిధులు అధికారులను కోరారు.

## బస్సు షెల్టర్ లో ముళ్ల కంపలు విషపురుగులు



**నారాయణపేట, జూలై 28 (నిఘా న్యూస్):** నారాయణపేట నుంచి హైదరాబాద్ కు వెళ్లే రోడ్డులో లింగంపల్లి స్టేజ్ దగ్గర సత్య సాయి బాబా వారు ప్రయాణికుల సౌకర్యార్థం స్టేజ్ దగ్గర బస్టాండ్ నిర్మించారు. ఇప్పుడు ఆ బస్టాండ్ విషపురుగులకు అడ్డగా మారినది చుట్టుపక్కన కంప చెట్లు విష పురుగులతో భయపడుతున్నారు. సంబంధించిన అధికారులు చూసి చూడనట్లు మౌనం గ్రామ పంచాయతీ కార్యదర్శికు ప్రజలు శుభ్రం చేయించాలని తెలియచేసిన పట్టించుకోవడంలేదని ప్రయాణికులు తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు శుభ్రం చేయించి ప్రణాయకులకు సౌకర్యం కలిగించాలని స్థానికులు కోరారు.

## అమ్మవారికి బోనం సమర్పించిన శ్వేతా రెడ్డి



**ఐ ఎస్ సదన్, జూలై 28 (నిఘా న్యూస్):** ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో ఆషాడమాస బోనాల జాతర సందర్భంగా పలు ఆలయాలను డివిజన్ బిజెపి కార్పొరేటర్ జంగం శ్వేతా రెడ్డి దర్శించుకున్నారు. అమ్మ వాళ్లకు ప్రత్యేక బోనం సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాల జాతర శుభాకాంక్షలు తెలిపారు. అన్ని ఆలయాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. ప్రతి ఒక్కరు సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

# ఆధ్యాత్మిక సేవ నుండి ఎమ్మెల్యేగా ఎదిగిన బత్తుల



**రాజానగరం, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** ఆధ్యాత్మిక సేవలో తన జీవితాన్ని ప్రారంభించిన బలరామ కృష్ణ రాజకీయంగా చెప్పుకోదగ్గ వ్యక్తిగా ఎదిగారు. కోరుకొండ మండలం గాదరాడ గ్రామం లో 54 దేవాలయాలతో ఆధ్యాత్మికతతో కూడిన ఒక భక్తి సమ్మేళనాన్ని నిర్వహించారు. రాజానగరం నియోజకవర్గంలో బాగా స్థిరపడిన జక్కంపూడి రాజకీయ కుటుంబాన్ని విజయవంతంగా సవాలు చేసిన బలరాముడు. ఒక గోశాల, ఉచిత కళ్యాణ మండపం. గత తొమ్మిదేళ్లుగా, అతను ఆధ్యాత్మిక, మానవతా కార్యక్రమాలలో చురుకుగా అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. బలరామకృష్ణ భార్య వెంకటలక్ష్మి గతంలో గాదరాడ గ్రామం నుండి వైఎస్-ఆర్‌సీపీ నుంచి ఎంపీటీసీ సభ్యురాలుగా గెలుపొందారు. బలరామకృష్ణ, వైఎస్సార్‌సీపీలో భాగమే అయినప్పటికీ రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అయినా జక్కంపూడి రాజాతో విభేదాల కారణంగా బలరామకృష్ణ పార్టీని వీడారు. ఆ తర్వాత జనసేన పార్టీలో చేరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. రాజానగరం నియోజకవర్గ 2024 లో సార్వత్రిక ఎన్నికలలో బలరామ కృష్ణ ఎన్డీయే పార్టీల మద్దతుతో జనసేన టిక్కెట్‌పై రాజనగరం నుంచి పోటీ చేశారు. 34,049 ఓట్ల మెజార్టీతో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి జక్కంపూడి రాజాను ఓడించి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై చట్టసభలో అడుగు పెట్టారు. రాజకీయంగా బలమైన జక్కంపూడి రాజకీయ కుటుంబాన్ని సవాలు చేయడం ద్వారా బలరామ కృష్ణ రాజానగరంలో ప్రధాన ప్రత్యామ్నాయంగా నిలిచారు. ఆలయ భూములకు సంబంధించిన వివాదాలు, భూముల కొనుగోళ్లలో ఆర్థిక అవకతవకలు, నకిలీ ఓటరు నమోదు ఆరోపణల వంటి సమస్యలను పరిష్కరించడంలో బలరామకృష్ణ కు మంచి గుర్తింపు వచ్చింది. టీడీపీతో సీట్ల సర్దుబాటుకు ముందు కూడా జనసేన తరపున పవన్ కళ్యాణ్ ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ లో మొదటి సీటు రాజానగరం కావడం గమనార్హం.

# జడ్పిటిసిగా పైడి సేవలు అభినందనీయం



### జడ్పీ చైర్మన్ చంద్రశేఖర్

**దమ్మపేట, జూలై 28 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు సేవలు దమ్మపేట మండలంలో అమోఘమని జడ్పీ చైర్మన్ చంద్రశేఖర్ అన్నారు. కొత్తగూడెంలో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లావ్యాప్తంగా ఉన్నా జడ్పీటీసీలకు చివరి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావుకు సన్మానం చేసి దమ్మపేట మండలం వ్యాప్తంగా వారు చేసిన సేవలను జడ్పీ చైర్మన్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్మపేట జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు సేవలు అమోఘమని, మండల వ్యాప్తంగా ప్రతి వ్యక్తితో సత్సంబంధాలు కలిగిన వ్యక్తి జడ్పిటిసి పైడి అనీ, మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఆయన చేసిన అభివృద్ధిని ఆయన గుర్తు చేశారు. జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు కేవలం ఒక రాజకీయ నాయకుడిలా కాకుండా కుటుంబ సభ్యుడిగా ప్రతి ఒక్కరికి జడ్పిటిసిగా సేవలందించారని గుర్తు చేశారు. జిల్లావ్యాప్తంగా ఉత్తమ జడ్పిటిసిలో పైడి వెంకటేశ్వరరావు ఒకరని, కల్మషం లేని వారిని, ప్రతి వ్యక్తికి ప్రతి గ్రామానికి సేవ చేసిన వారిని అన్నారు. ఆయన తన జడ్పిటిసి పదవీకాలంలో చివరి సర్వసభ్య సమావేశంలో పాల్గొనడం బాధాకర విషయం అయినాసరే. జడ్పిటిసి పదవికి తగిన న్యాయం చేశారని తెలిపారు.

# బోనాల జాతర ఉత్సవాలలో వైద్య శిబిరం

### సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్.సాయిబాబా యాదవ్



**హైదరాబాద్, జులై 28 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరంలో బోనాల జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకుని దేవాలయాల దగ్గర భక్తులు అస్వస్థతకు గురి అయితే వైద్య సేవలు అందించడానికి వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ మాట్లాడుతూ కింగ్ కోటి క్లస్టర్ పరిధిలోని బొగ్గులకుంట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నారాయణగూడ భూలక్ష్మి దేవాలయం ఆవరణలో డాక్టర్ అనూష ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారని తెలిపారు. అదేవిధంగా డి.బి.ఆర్ మిల్స్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని లోవర్ ట్యాంక్ బండ్ కట్ట మైసమ్మ దేవాలయం ఆవరణలో డాక్టర్ అవంతి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పర్యవేక్షణలో భాగంగా కింగ్ కోటి క్లస్టర్ సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ వైద్య శిబిరాలకు పర్యటించి మాత్రలు, ఔషధాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. వైద్య సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అనారోగ్య సమస్య వచ్చిన ప్రాథమిక వైద్యం అందించడమే వైద్య శిబిరం లక్ష్యం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ నేతలు



**మధిర, జులై 28 (నిఘా న్యూస్):** ప్రధాని మోడీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి కార్యాలయంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి.బిజెపి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ తదితర నాయకులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాని మోడీ దేశంలో జరుగుతున్న అనేక గుణాత్మక మార్పులను వివరించారని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరినట్లు తెలిపారు. అలాగే బీజేపీ నాయకులు త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పార్టీని మరింత విస్తరింపజేయాలన్నారు. అనంతరం కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఇటీవల మృతి చెందిన బీజేపీ నాయకులు కాసీన నాగభూషణం కుటుంబాన్ని పరాశించారు. అలాగే 22వ వార్డు కౌన్సిలర్ కట్ట గాంధీ ఆస్వస్థకు గురైన నేపథ్యంలో ఆయన్ని పరమాశించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పుప్పాల చంద్రమౌళి, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు కుక్కల రాము, బాడిశ అర్జున్ రావు,వెంకట్, పెరుమాళ్లపల్లి మోహన్ రావు,సాయిరాం, శంకర్, దాసు, గౌస్,ఖాజామియా,తదితరులు పాల్గొన్నారు.

# గుండ్ల పోచంపల్లి లో ఘనంగా బోనాలు



**మేడ్చల్, జులై 28 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో గల పోచమ్మ తల్లి బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 5వ వార్డు యువ నాయకుడు కుంద భానుచందర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఎస్సీ కాలనీలో పోచమ్మ తల్లి బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కోరిన కోరికలు తీర్చే మహిమగల అమ్మవారు పోచమ్మ తల్లి అని, అమ్మవారికి మొక్కుకొని ఏ కార్యక్రమాలు నిర్వహించిన తప్పకుండా అందులో విజయం సాధిస్తారని కూడా ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఏటా అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమం కూడా చిన్న పెద్దలు అందరు కలిసి ఎంతో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు 12వ వార్డు కౌన్సిలర్ సాయి పేట శ్రీనివాస్, 5వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుండ భానుచందర్, గుడి పెద్దలు జోగోల్ల కృష్ణ,డప్పు కృష్ణ, వెంకటేష్, యాదగిరి, నరసింహ, జనార్ధన్, నవీన్,రాజు, సురేష్,చింటూ, కొమ్ము గణేష్, తదితరులు పాల్గొన్నారు.



హబ్సిగూడ డివిజన్లో బోనాల పండగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తుల కోలాహలం తో ఆలయాలు సందడిగా మారాయి. బోనాలు సమర్పించుకుని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. బిజెపి సీనియర్ నాయకులు తిండేరు హనుమంతరావు దంపతులు అమ్మవారిని సందర్శించుకుని బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

*-హబ్సిగూడ జూలై 28(నిఘా న్యూస్):*

## సిఆర్ ఎంపి రోడ్లపై యాక్షన్ ప్లాన్

### జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్



**ఉప్పల్, జూలై 28 (నిఘా న్యూస్):** ఎల్బీనగర్ జోన్ జీహెచ్ఎంసీ అధికారుల ఆధ్వర్యంలో క్రంప్ సీఎంఆర్ పి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా 155 కిలోమీటర్ల పొడవున ఉన్న 81 సీఎంఆర్.పి రోడ్ల మెయింటెనెన్స్ సహా ఇతర అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాబోయే 30 రోజులకు సంబంధించిన మిషన్ యాక్షన్ ప్లాన్ రెడీ చేసినట్లుగా అధికారులు తెలియజేశారు. ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు.

## మైసమ్మ ఆలయంలో మంత్రి సురేఖ పూజలు



**సికింద్రాబాద్, జూలై 28 (నిఘా న్యూస్):** చిలుకల గూడా కట్ట మైసమ్మ ఆలయాన్ని సందర్శించి బోనం సమర్పించుకున్నా దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశిష్టమైన తెలంగాణ సంస్కృతికి బోనాల వేడుకలు ప్రతికలుగా నిలుస్తాయని చిలకలగూడలోని చారిత్రాత్మక కట్ట మైసమ్మ అమ్మవారు, ప్రజలందరినీ సుఖ సంతోషాలతో ఉంచాలని వేడుకుంటున్నామని ఆమె అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీఇంచార్జ్ఆదం సంతోష్ కుమార్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి అమ్మవారి పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ ఆదం సృజన్ కుమార్, అమర్నాథ్ గౌడ్, సతీష్, అనిల్ కుమార్ రైల్వే శ్రీను, శ్రీను రెడ్డి, వెన్న తదితరులు పాల్గొన్నారు.

## బోనాల జాతరలో పాల్గొన్న ఈటెల



**మనోహరాబాద్, జులై 28 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ పట్టణంలో బోనాల జాతర సందర్భంగా బిజెపి నాయకుల ఆహ్వాన మేరకు పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. అనంతరం గ్రామ దేవత పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాన్న పూజారి ఎంపీ గోత్ర, నామాలతో అర్చన చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం గ్రామ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ ఈటెల రాజేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్. చంద్ర శేఖర్, కొత్తూరి నర్సింలు, కుమ్మరి కృష్ణ, నత్తి వంశీకృష్ణ, గ్రామ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో కార్పొరేటర్ పూజలు



**గడ్డి అన్నారం, జూలై 28 (నిఘా న్యూస్):** గడ్డి అన్నారం డివిజన్ పరిధిలోని పోచమ్మ ఆలయాన్ని డివిజన్ బిజెపి కార్పొరేటర్ బద్దం ప్రేమ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు కార్పొరేటర్ దంపతులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో డివిజన్ ప్రజలు సంతోషంగా ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు.



**మైలార్దేవపల్లి డివిజన్ పరిధి పద్మశాలి పురంలో బోనంతో వెళ్లి అమ్మవారికి మొక్కును చెల్లించున్న మహిళలు.**

*రాజేంద్రనగర్ జూలై 28 (నిఘా న్యూస్):*

## కాప్రాలో ఘనంగా బోనాల పండుగ

### అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే




**కాప్రా, జూలై 28 (నిఘా న్యూస్):** బోనాల ఉత్సవాల సందర్భంగా కాప్రా సర్కిల్ పరిధి లో జరిగిన వేడుకలలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అమ్మవారి ఆలయాలను దర్శించుకొని అమ్మవారికి మొక్కుకు చెల్లించుకున్నారు. ఈ సందర్బంగా ఆయా ఆలయాల్లో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అమ్మవార్ల ఆశీర్వాదంతోప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించేలా అమ్మవారి ఆశీస్సులు కలకాలం కొనసాగాలని తాను ప్రార్థించడం జరిగింద ని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనతో పాటు ఉన్నారు.

## దమ్మపేటలో ఘనంగా బోనాల వేడుకలు



**దమ్మపేట, జూలై 28 (నిఘా న్యూస్):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో ఆషాఢ మాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ఆడపడుచులు, కోడళ్ళు, స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బోనాల వేడుకలు గ్రామంలో భక్తి, ఆనందాన్ని నింపాయి. వేడుకల ప్రారంభంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని తొమ్మిది అమ్మవారి ఆలయాలను పర్యటిస్తూ, భక్తులు బోనాలను మోసుకొని ఊరేగింపుగా సాగారు. ఈ ఊరేగింపులో పలు సంప్రదాయ కళలు, మేళతాళాలు, డప్పు నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. యువతులు, మహిళలు కలసి బోనాలను మోసుకొంటూ, గ్రామ దేవతలకు పూజలు అర్పించారు. ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలు ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని అందంగా అలంకరించడం జరిగింది, బోనాల వేడుకల సందర్భంగా పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. దమ్మపేట బోనాల వేడుకలు ప్రతి ఏటా ఇలానే సాంప్రదాయంగా నిర్వహించడం వలన గ్రామస్తుల మధ్య స్నేహం, సోదరత్వం పెంపొందుతాయి.

## బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన ప్రతీక



**అశ్వారావుపేట, జూలై 28 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలానికి చెందిన మానేపల్లి శ్యామ్, కృష్ణవేణి దంపతుల పెద్ద కుమార్తె ప్రతీక ప్రిన్సెస్ 2024 సంవత్సరానికి గాను రాజీవ్ గాంధీ యూనివర్సిటీ అఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ, నిర్మల్ జిల్లా బాసర,త్రిబుల్ ఐటీ లో సీటు సాధించినది. శ్రీ గౌతమి పబ్లిక్ స్కూల్ లో చదివిన విద్యార్థిని పదవ తరగతిలో 10 జిపిఎ సాధించింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మానేపల్లి శ్యామ్, కృష్ణవేణి దంపతులు మాట్లాడుతూ బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు లభిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని,పదో తరగతిలో చూపిన ఉత్తమ ప్రతిభతోనే ఇక్కడ ఇంజినీరింగ్ విద్య పూర్తి చేయవచ్చనేది సదవకాశం. ఆరేళ్ల పాటు అభ్యసించి ఇంజినీరింగ్ పట్టాతో పాటు ప్రాంగణ ఉద్యోగంతో కెరీర్ అభివృద్ధి మార్గంలో నడిపించుకోవచ్చని,బాసర ఐఐటీలో సీటు కోసం ఎక్కువ మంది పోటీ పడుతుంటారు.మా కుమార్తెకు బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం మాకు గర్వకారణ మని వారు అన్నారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన ప్రతీక ప్రిన్సెస్ కు గౌతమీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కోటారు చలపతిరావు ఆమెను అభినందించారు.

## శ్రీ ఈదమ్మ దేవాలయానికి పోటెత్తిన భక్తులు



**రాజేంద్రనగర్, జులై 28 (నిఘా న్యూస్):** బోనాల పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న శ్రీఈదమ్మ శ్రీభులక్ష్మమ్మ దేవాలయానికి బోనాలను నెత్తిన పెట్టుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న మహిళామణులు.గ తేడాది కంటే ఈ ఏడాది భక్తుల రద్దీ పెరిగిందని దేవాలయ కమిటీ సభ్యులు చెప్పారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులతో దేవాలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వై.శ్రీధర్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీధర్ సభ్యులు వై గోపాల్.కె నగేష్ వై.రామకృష్ణ కె. రమేష్ ఇ.వేణుగోపాల్ నేతృత్వంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయండి

### ఖమ్మం కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల ఆదేశం



**ఖమ్మం, జూలై 28 (నిఘా న్యూస్):** జర్నలిస్ట్ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి సత్వరమే ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఖమ్మం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్, నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో ఆదివారం క్యాంప్ కార్యాలయంలో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో చర్చించి ఖమ్మం నగరంలో అవసరమున్న చోట ఖబరస్థాన్, షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం ఉండేలా చూడాలన్నారు. శిథిలావస్థలో ఉన్న సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్,ట్రైబల్ వెల్ఫేర్ తో పాటు ఇతర ప్రభుత్వ స్కూల్స్ ఏవైనా ఉంటే తక్షణమే ఖాళీ చేసి వాటిని కూలగొట్టి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అవసరమున్న చోట తాత్కాలిక భవనాల్లో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలనీ మంత్రి తుమ్మల సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ లో శానిటేషన్ విషయంలో అపరిశుభ్రత ఉందని, అసౌకర్యంగా ఉందని ప్రజల నుంచి పిర్యాదులు ఉన్నాయని,మున్సిపల్ కమిషనర్ సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఖమ్మం నగరంలో వరద నీరు ఎక్కడ నిలవకుండా డ్రైనేజ్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా మెరుగు పరచాలని సూచించారు. సారథి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సత్వరమే ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ స్థలాల్లో పరిశుభ్రత ఉండేలా యజమానులకు తగిన ఆదేశాలు జారీ చేసి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పౌర సమాజానికి పెను విపత్తుగా మారిన గంజాయి డ్రగ్స్ మహమ్మారి ఖమ్మం లో కనపడకుండా చేయాలన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ ప్రజలకు ఆహ్లాదం పంచేలా మౌలిక వసతుల కల్పన చేయాలనీ, మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు రహదారి మంజూరు అయిన నిర్మాణం సత్వరమే చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ఇచ్చారు. అర్బన్ పార్క్ లో ఆహ్లాదం కోసం ఏయే శాఖలు నిర్మాణం చేపట్టాలో శాఖల వారీగా నివేదిక తయారు చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను మణిహారంలా తీర్చిదిద్దాలనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# పెద్ది రెడ్డి కబ్జాలపై మండిపడ్డ రామచంద్ర యాదవ్



**తిరుపతి, జూలై 28 (నిఘా న్యూస్):** భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ తన స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై విరుచుకుపడ్డారు. పెద్దిరెడ్డి కి సంబందించి ఆఫడివిటీ లో పొందు పరచని142 అక్రమ ఆస్తుల వికరాలను తప్పు అని నిరూపిస్తే నా పార్టీని రద్దు చేసి రాజకీయ సన్యాసం చేస్తాను. పుంగనూరు నియోజకవర్గ ఎన్నికల్లో ఎన్నికల సంఘం నియమాలను ఉల్లంఘించారని పెద్దిరెడ్డి పై మండి పడ్డారు. ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ దాఖలు లో పెద్దిరెడ్డి తన వివరాలను తప్పుడు దాఖలు చేశారు. పుంగనూరులో అత్యంత విలువైన భూములను బెదిరించి అధికారం ఉపయోగించి పేదల ను మోసం చేసి ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని తన కుటుంబ సభ్యులు పై రిజిస్ట్రేషన్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగల్లు పర్యటన చేసినపుడు 307, అక్రమ కేసులు పెట్టిన ఎస్ పి.గంగాధర్ కు పోస్టింగ్ ఇవ్వడంపై పార్టీనాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు జరిగిన ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి కి కనీస ప్రతి పక్ష హోదా కల్పించుకుండా తగిన రీతిలో బుద్ధి చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో తన ప్రభుత్వ హయాంలో ఎన్ని అరాచకాలు జరిగినా పట్టించుకొనే పాపాన పొలెదు. ప్రస్తుతం ఢిల్లీకి పోయి కూటమి ప్రభుత్వంపై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులు కబ్జా చేసి మేము కరెక్టుగా ఉన్నామని మాది అంతా రైట్ అంటూ మిదున్ రెడ్డి ప్రెస్ ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు. ఎన్నికల ఆఫడఫిట్ లో పొందుపరచని 142 ఆస్తుల యొక్క వివరాలతో సహా హైకోర్టుకు దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవినీతి పరులను, సహకరించిన అధికారులను క్షమించకుండా తగిన శిక్షలు వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు.

# పాలకుర్తిలో బిజెపి కార్యకర్తల సమావేశం



**పాలకుర్తి, జూలై 28 (నిఘా న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పాలకుర్తి మండల కార్యవర్గ సమావేశం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, కర్ర శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. పాలకుర్తి మండల పార్టీ కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా పార్టీ పిలుపు మేరకు మండల అధ్యక్షులు దుంపల సంపత్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ పార్టీ అంతర్గత విషయాలపై, పార్లమెంట్ ఎలక్షన్లో మండలంలో గ్రామాలలో వచ్చిన ఓట్ల శాతంపై విశ్లేషణ చేయడం. పార్టీ ముందున స్థానిక ఎలక్షన్ లో గెలుపుపై సమీక్షా కాంగ్రెస్ వైఫల్యాలపై గ్రామాలలో అనుసరిచే విధి విదానాలపై చర్చించడం జరిగింది. కిసాన్ సెల్ నియోజకవర్గ కన్వీనర్ మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి, జిల్లా బీజేవైఎం కార్యదర్శి రానా ప్రతాప్, ప్రధాన కార్యదర్శిలు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, ఉపాధ్యక్షులు బోనగిరి శ్రీను, కమ్మగాని నాగేష్, ఈర్ల రాజు, కాసోజ్ సమ్మయ్య చారి, ప్రధాన కార్యదర్శులు ఘన రాజు పిట్టల సైదులు, గుగ్గిలో ముఖద్దం, గుగ్గిల సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు అమరేందర్, ఓబీసీ మూర్చ మండల అధ్యక్షుడు మామిళ్ళ వెంకన్న, ధరవత్ రాజ్ నాయక్, బీజేవైఎం నాయకులు బత్తోజు శ్రవణ్, కనకరాజు రామ్, సోషల్ మీడియా

# గ్రూప్ 2,3, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

### రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో కోచింగ్ క్యాంప్



**కూసుమంచి, జులై 28 (నిఘా న్యూస్):** పాలేరు నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న గ్రామీణ నిరుద్యోగులకు తెలంగాణ రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. రాష్ట్రంలో పోటీపరీక్షలకు అత్యున్నత శిక్షణా సంస్థ రైట్ ఛాయిస్ అకాడమీ సహకారంతో త్వరలో జరగనున్న గ్రూప్2,3 పరీక్షలతో పాటు రాబోయే పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి పొంగులేటి శీనన్న నిరుద్యోగ కానుక పేరిట ఉచిత కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మంత్రి విడుదల చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగులంతా.. ఈ శిక్షణా శిబిరాన్ని ఉపయోగించుకొని తమ కలల ఉద్యోగాన్ని సాధించేందుకు కృషిచేయాలని పొంగులేటి ఆకాంక్షించారు. గతంలో కూడా తాను ఎంపీగా ఉన్న సమయంలో రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ సహకారంతో ఏర్పాటు చేసిన కోచింగ్ క్యాంప్ లో వందలాది మంది ఉద్యోగాలు సాధించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ మాట్లాడుతూ. రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీల సహకారంతో పోటీ పరీక్షల శిక్షణతో పాటు, మాక్ టెస్టులు, ఉచిత స్టడీ మెటీరియల్ ను ఈ శిక్షణా శిబిరంలో అందించనున్నట్లు తెలిపారు. పాలేరు నియోజవకర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న వారంతా ఆగస్ట్ 9లోపు అభ్యర్థి పేరు, గ్రామం, మండలం వివరాలను 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో పంపాలని మెండెం కిరణ్ కోరారు. వేలకు వేలు ఫీజులు కట్టి కోచింగ్ తీసుకోలేని గ్రామీణ విద్యార్థుల కోసం మంత్రి పొంగులేటి ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు

### ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు



**పటాన్ చెరు, జూలై 28 (నిఘా న్యూస్):** ఆషాఢ మాసం బోనాల పండగ సందర్భంగా భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి దేవాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. రామచంద్రపురం, భారతి నగర్ డివిజన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్సవాలో ఆమె పాల్గొన్నారు. పాత రామచంద్రాపురంలో పోచమ్మ తల్లినీ, భేల్ పెద్దమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాలో వడియరాజుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో కార్పొరేటర్ సింధు పాల్గొన్నారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజికవర్గం ఎంఐజి కాలనీలో గల శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఆలయ సభ్యులు కార్పొరేటర్ ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అమ్మవారికి భూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు.. రామచంద్రాపురంలో బోనాల ఉత్సవాలు సంధర్భంగా పాత రామచంద్రాపురం, కచిరెడ్డిపల్లిలోని పోచమ్మ ఆలయంలో మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజికవర్గం ఎంఐజి కాలనీలోని శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే అరకేపూడి గాంధీతో కలిసి ఆదర్శ్ రెడ్డి పూజలు చేశారు.

## శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లికి ఎమ్మెల్యే బత్తుల పూజలు





**కోరుకొండ, జులై 28 (నిఘా న్యూస్):** కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ మాతృశ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించిన రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి. అనంతరం ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది. అలాగే రఘుదేవపురం గ్రామంలో ఆషాడ మాసం సందర్భంగా శాకాంబరి అవతారం ఎత్తిన దుర్గమ్మ అమ్మవారికి చీర, సారే అందించే కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామంలో ఆడపడుచులతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించి చీర సారే అందజేసిన రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ భక్తుల వెంకటలక్ష్మి అనంతరం ఆలయ కమిటీ ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామడుగులో వైభవంగా పోచమ్మ బోనాలు



**రామడుగు, జులై 28 (నిఘా న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో అన్ని కుల సంఘాలు కలిసి ఆదివారం శ్రీ పోచమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గ్రామంలోని సారెగమ్మ అమ్మవారికి బోనాలను అర్పించిన అనంతరం అన్ని కుల సంఘాలతో గ్రామస్తులంతా కలిసి పోచమ్మ తల్లికి ఇంటింటా బోనం తీసి జాతర నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ముత్యాల పోచమ్మ అమ్మవారికి బోనాలను చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామమంతా సుఖసంతోషాలతో సిరిసంపదలతో వెలసిల్లాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లికి బిజెపి నేతల పూజలు



**రామడుగు, జూలై 28 (నిఘా న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పోచమ్మ బోనాల జాతరను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ తమ శ్రేణులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు మోడీ రవీందర్, ఉప్పు రాంకిషన్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, పోచంపల్లి నరేష్, బొజ్జ తిరుపతి, నీలం లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## బోరు మోటర్ కోసం ఎంపీకి వినతి



**రామడుగు, జూలై 28 (నిఘా న్యూస్):** రామడుగు మండలం రుద్రారం గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు ఆదివారం శాలువతో ఘనంగా సన్మానం నిర్వహించారు. అనంతరం రుద్రారం గ్రామంలోని బ్రహ్మంగారి ఆలయ ప్రాంగణంలో నీటి కొరత తీవ్రంగా ఉన్నందున బోరు మోటర్ మంజూరు చేయాలని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోటగిరి నరసింహ చారి, మాజీ ఉప సర్పంచ్ కట్ట బ్రహ్మాచారి, కోటగిరి ఆంజనేయులు నరేంద్ర చారి విజేందర్, రవీంద్ర చారి, పురుషోత్తమ చారి, నాగరాజు, కట్ట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిటీ రోడ్డు కోసం ఎమ్మెల్యేకు వినతి పత్రం



**వలిగొండ, జూలై 28 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం దుప్పెల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ సభ్యులు ఆదివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి గోపరాజుపల్లి స్టేజి నుండి దుప్పల్లి వరకు బి.టి రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేసి మన గ్రామ రోడ్డు పరిస్థితిని చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు పల్సం స్వామి, పసునూరి వెంకటయ్య, గాధగోని విక్రమ్, బొల్ల విజయ్,భరత్ తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు తిరుపతి నగరంలో పలుచోట్ల తన అభిమానులు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి నాయకులు బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నేతలు బుల్లెట్ రమణ, డాక్టర్.సుధాకర్ రెడ్డి రామారావు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

*-తిరుపతి, జూలై 28 (నిఘా న్యూస్):*

## అమీన్పూర్ లో ఘనంగా బోనాలు

### అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి





**పటాన్ చెరు, జూలై 28 (నిఘా న్యూస్):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. ఆషాడ మాసం పురస్కరించుకొని ఆదివారం మున్సిపల్ పరిధిలో నిర్వహించిన బోనాల పండుగలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన గోల్నాక కార్పొరేటర్



**అంబర్ పేట్, జూలై 28 (నిఘా న్యూస్):** ఆషాడ మాస బోనాల జాతరను పురస్కరించుకొని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ అంబర్ పేట నియోజకవర్గంలోని అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోల్నాక, నల్లకుంట, బర్కత్ పురా, కాచిగూడ, బాగ్ అంబర్ పేట్, అంబర్ పేట్ తదితర ప్రాంతాల్లోని అమ్మవారి దేవాలయాలలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయలా నిర్వాహకులు కార్పొరేటర్ ను శాలువాలతో సత్కరించారు.

## అంబర్ పేటలో ఎనుముల కృష్ణారెడ్డి పూజలు



**అంబర్ పేట్, జూలై 28 (నిఘా న్యూస్):** ఆషాడ మాస బోనాల జాతరను పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి అంబర్ పేట నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోల్నాక, నల్లకుంట, బర్కత్ పురా, కాచిగూడ, బాగ్ అంబర్ పేట్, అంబర్ పేట్ డివిజన్లలోని అమ్మవారి దేవాలయాలలో ఆయన కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్, రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల నిర్వాహకులు కార్పొరేటర్ ను శాలువాలతో సత్కరించారు. ఈ పూజాది కార్యక్రమాల్లో గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజేపీ విస్తృత స్థాయి సమావేశం



**భువనగిరి, జూలై 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ పాల్గొనడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు వారు పార్టీ బలోపేతం గురించి, మండలంలోని సమస్యల గురించి తీర్మానాలను చేయడం జరిగింది. ఇట్టి తీర్మానాలను సమావేశానికి వచ్చినటువంటి కార్యకర్తలు నాయకులు ఆమోదం తెలపడం జరిగింది. రానున్న రోజుల్లోగ్రామగ్రామానపార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కష్టపడాలని సమావేశానికి హాజరైన నాయకులు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిఎన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్ బిజెపి జిల్లా కార్యదర్శులు కొప్పుల యాదిరెడ్డి, వేముల నరేష్ అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, కిసాన్ మోర్చాజిల్లా కార్యదర్శి కందుల తానేష్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మీ, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, యువమోర్చా జిల్లా కార్యదర్శి రేగురి అమరేందర్, పార్టీ సీనియర్ నాయకులు దంతూరి సత్తయ్య, సీలోజు శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్ బొడిగె ఆనంద్ పాక పుల్లయ్య మాజీ మండల అధ్యక్షుడు నాగేల్లి సుధాకర్, అశోక్ రెడ్డి మైసోల రామనర్సు మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి, మండల ఉపాధ్యక్షులు గంగాధర్ దయాకర్, వట్టిపల్లి సంతోష్, దయ్యాల వెంకటేశం, రుద్రపెల్లి మచ్చగిరి, రావుల పద్మా రెడ్డి నక్క సందీప్ రెడ్డి మండల కార్యదర్శిలు మందుల నాగరాజు, బైరు మల్లేశం, మైసొల్లమచ్చగిరి, గంగాపురంనరేష్,ఎదురుగట్ల వెంకటేశం, పార్టీ కోశాధికారి అప్పిశెట్టి సంతోష్ మాజీ ఉప సర్పంచ్ మైసొల్ల మచ్చగిరి, యువ మోర్చా మండలాధ్యక్షుడు రంజిత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివకుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పల్లెర్ల నరసింహ, ఓబిసి మోర్చా మండలాధ్యక్షుడు ఎలిమి నేటి వెంకటేశం పాతకోట నరేష,మహిళా మోర్చా మండల అధ్యక్షులు చిన్న అంజమ్మ, ప్రధాన కార్యదర్శి భాగ్యమ్మ, మంద నరసింహ, మైసొల్ల రామ నర్సు, ఓబీసీ మోర్చా, కిసాన్ మోర్చా,వివిధగ్రామాలబూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బషీరాబాద్ లో బోనాల వేడుకలు

### పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు, జూలై 28 (నిఘా న్యూస్):** మానసిక ప్రశాంతతోనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి వెల్లడించారు. ఆషాడ మాసంను పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు మహారాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోహిత్ మహారాజ్ ఆధ్వర్యంలో బషీరాబాద్ మండల కేంద్రంలోని పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయంలో బోనాల జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి బోనాల జాతర ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక యుగంలో హడావిడి జీవితంతో మనిషి మానసిక ప్రశాంతతను కోల్పోతున్నాడని వెల్లడించారు. కావున ఉన్న సమయంలో కొంత సమయం భగవంతుని సన్నిధిలో గడపాలని కోరారు. రేణుక తల్లి కళ్యాణం నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరూ భక్తి భావనతో బోనాలతో గ్రామదేవతలకు నైవేద్యాన్ని సమర్పించుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. దేవాలయ ఆవరణ అంతయు భక్తుల సందడితో కిటకిటలాడింది. భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలతో పాటు, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్ కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, నాగయ్య, మదినే సుభాష్, శివకుమార్, మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, రాకేష్ మహారాజ్, మాజీ వార్డు సభ్యులు సిద్ధూ, వ్యాపారవేత్తలు వేదాంత చారి, సంగమేశ్వర్ భక్తులు పాల్గొన్నారు.

# రంగసాయిపేటలో బిజెపి సమావేశం



**వరంగల్, జూలై 28 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల 42వ డివిజన్లో రంగసాయిపేటలో ఆదివారం జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. ఆదేశాల మేరకు బిజేపీ డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ నివాసంలో కార్యవర్గ సమావేశం. నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెర్థ ఆనంద్ విచ్చేసి డివిజన్ లోని సమస్యల మీద చర్చించడం జరిగింది డివిజన్ లో ప్రధాన సమస్యలు మద్దెలకుంట స్మశాన వాటిక, పులాయి కుంట స్మశాన వాటిక, ప్రతి వాడలో కుక్కల బెడద గల్లీలో బెల్ట్ షాపుల సమస్య చెత్త పేరుకుపోయిన మోరీలు తదితర అంశాలపై చర్చించారు. అదేవిధంగా కేంద్రం నుండి వచ్చే నిధులు డివిజన్లోని లబ్ధిదారులకు చేరే విధంగా. ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన సూచించారు, ఈ సమావేశంలో 42 వ డివిజన్ సీనియర్ నాయకులు శ్రీరామోజ్ మొహనాచారి బుత్ అధ్యక్షులు బక్కి రంజిత్,దుడ పరమేశ్, అరే కార్తీక్. దార బోయిన అనిల్,దుబ్బాల అశోక్, కృత్తం రంజిత్, బోయిని రాజు, చాపల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఎస్వీయూలో క్లీన్ క్యాంపస్-గ్రీన్ క్యాంపస్



- **ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలి**
- **ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు పిలుపు**

**తిరుపతి, జూలై 28 (నిఘా న్యూస్):** ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం వర్శిటీ పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న రోటరీ క్లబ్ స్వచ్ఛంద సేవకులను రిజిస్ట్రార్ అభినందించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం మానవాళికి, వన్యప్రాణులకు గణనీయమైన ముప్పును కలిగిస్తుందన్నారు. సముద్ర తాబేళ్లు, డాల్ఫిన్లు తిమింగలాలు వంటి సముద్ర జంతువులు ప్లాస్టిక్ వ్యర్థాలను ఆహారంగా పొరపాటు చేసి వాటిని తీసుకుంటాయని. ఫలితంగా అవి అనారోగ్యం, మరణానికి దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.పక్షులు మరియు ఇతర జంతువులు సైతం ప్లాస్టిక్ వ్యర్థాలలో చిక్కుకుపోతున్నాయని చెప్పారు. పర్యావరణ వ్యవస్థలకు నష్టం ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణ వ్యవస్థలకు గణనీయమైన నష్టాన్ని కలిగిస్తోందని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు ఒక ప్రాంతంలో పేరుకు పోయినప్పుడు,అది పర్యావరణ వ్యవస్థ సమతుల్యతను దెబ్బతీస్తుందని, మొక్కలు, జంతువుల జీవితాలకు హాని కలిగిస్తుందని చెప్పారు.ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణంలోకి హానికరమైన రసాయనాలను విడుదల చేస్తాయని,ఇది సమాజానికి మరింత నష్టానికి దారితీస్తుందన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం.. మానవ ఆరోగ్యానికి కూడా గణనీయమైన ప్రమాదాన్ని కలిగిస్తుందని, ప్లాస్టిక్ వ్యర్థాలు విచ్ఛిన్నమైనప్పుడు, పర్యావరణంలో హానికరమైన రసాయనాలను విడుదల చేస్తుందని,ఈ రసాయనాలు మానవ ఆరోగ్యానికి హాని కలిగించవచ్చన్నారు.త్వరలో ఎస్వీయూలో క్లీన్ క్యాంపస్, గ్రీన్ క్యాంపస్. కార్యక్రమాన్ని ఉద్యమస్థాయిలో చేపడుతామని, ఇందుకోసం విద్యార్థులతో వాలంటీర్ల బృందాలను ఏర్పాటు చేస్తామని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తిరుపతి రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు వేమూరి జయరాం ప్రసాద్ రోటరీ క్లబ్ సభ్యులు శివాజీ, ఏబీవీపీ మాజీ జాతీయ కార్యదర్శి నాగోతు హరికృష్ణ, స్వచ్ఛంద సేవకులు మార్కండేయ, ధరణి తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో దివిస్ కంపెనీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫిల్టర్ ను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

*-వలిగొండ, జూలై 28 (నిఘా న్యూస్):*

## ధర్మరాజుల స్వామి మహాభారతం ఉత్సవాలు

### పట్టు వస్త్రాలు సమర్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని





**తిరుపతి, జూలై 28 (నిఘా న్యూస్):** పేరూరు పంచాయతీలో ఎన్టీఆర్ కాలనీ వద్ద ఉన్న శ్రీకృష్ణ ద్రౌపది ధర్మరాజుల స్వామి దేవాలయము నందు 29వ సంవత్సర మహాభారత మహోత్సవాలు ఈనెల 10వ తేదీ నుంచి 28వ తేదీ వరకు 19 రోజుల పాటు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం నాడు నిర్వహించిన ముగింపు ఉత్సవాలలో కావడంతో అగ్నిగుండ కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షతో భక్తులు మహాభారతం ఉత్సవాలలో భాగంగా అగ్నిగుండ ప్రవేశంలో భారీగా భక్తులు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుంటారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రాలను సమర్పించారు. శ్రీకృష్ణ ద్రౌపది ధర్మరాజుల స్వామి మహాభారతం ఉత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి తీర్థప్రసాదాలు అందించి ప్రార్ధన ప్రాప్తిరస్తు అని దీవించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## సంకీస గ్రామంలో భద్రకాళి అమ్మ వారికి పూజలు



**డోర్నకల్, జూలై 28 (నిఘా న్యూస్):** పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని భద్రకాళి అమ్మవారికి గ్రామ ప్రజలు పూజలు నిర్వహించినట్లు శెట్టి అమరేందర్ తెలిపారు. ఆదివారం మండలంలోని పెరుమాండ్ల సంకీస గ్రామంలో ఆషాడ మాస చివరి ఆదివారం మహిళలు గ్రామస్తులు బోనాలు మేళ్ల తాళాలతో డీజే పాటలతో భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా అమరేందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై చివరి రోజు ఆషాడ మాసంలో గ్రామ ప్రజలు ఆడబిడ్డలు ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులు పండించిన పంట గిట్టుబాటు ధర ఉండాలని భద్రకాళి అమ్మవారిని కొలుస్తూ పూజలు నిర్వహిస్తామని గ్రామంలో ఊరేగింపు, డోలు మేళాలతో ఊరు చివరన ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వేడుకలలో కాసం శేఖర్ గండు బాబు రవీందర్ వీరారెడ్డి వెంకన్న శ్రీనివాస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ముత్యాల పోచమ్మ ఫలహారపు బండి ఊరేగింపు



**నల్లకుంట, జూలై 28 (నిఘా న్యూస్):** ఆషాడమాస బోనాలను పురస్కరించుకుని ఆదివారం రాత్రి గోల్నాకకు చెందిన బిజ్జి యశ్వంత్ గంగపుత్ర (బాబీ) ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ ఫలహారపు బండి ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. గత 19 సంవత్సరాలుగా బోనాల పండుగ సందర్భంగా ఈ ఫలహారపు బండి ఊరేగింపును నిర్వహిస్తున్నారు. రాత్రి 8 గంటలకు తిలక్ నగర్ రైల్వే బ్రిడ్జ్ నుండి ఫలహారం బండి ఊరేగింపు బయలుదేరి గోల్నాక బోయబస్తీలోని ముత్యాల పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. అనంతరం అమ్మవారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాలేయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి




**విశాఖపట్నం, జూలై 28 (నిఘా న్యూస్):** కాలేయ వ్యాధి పట్ల అప్రమత్తతో ఉండాలని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ అన్నారు. వరల్డ్ హైపటైటిస్ డే సందర్భంగా ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ వద్ద ఆంధ్ర మెడికల్ కాలేజ్ కేజీహెచ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, మైక్రోబయాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా ఈ వ్యాధిని అదుపులో ఉంచవచ్చని తెలిపారు.



సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డా.రవి రాథోడ్ ను పరామర్శించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డాక్టర్ రవి రాథోడ్ తండ్రి భూక్యా దేశ్య నాయక్ రెండు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

*-పాలకుర్తి, జూలై 28 (నిఘా న్యూస్):*



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఆర్టీసీ ఎండి సజ్జనర్. అనంతరం వేద ఆశీర్వచనం చేసిన వేద పండితులు సజ్జనార్ దంపతులకు స్వామివారి ప్రసాదం అందజేసిన ఆలయ ఈవో.

*-యాదగిరి గుట్ట, జూలై 28 (నిఘా న్యూస్):*

## పాలకుర్తిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**పాలకుర్తి, జూలై 28 (నిఘా న్యూస్):** జనగాం జిల్లా పాలకుర్తి పట్టణ కేంద్రంలోని మాంగళ్య ఫంక్షన్ హాల్లో పదో తరగతి 1984-1985 పాలకుర్తి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి మాజీ జెడ్పీటీసి పుస్కూరి శ్రీనివాస్ రావు తోటి విద్యార్థిని విద్యార్థులతో కలిసి వారి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం గురువులకు సన్మానం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

## గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి



**గార్ల, జూలై 28 (నిఘా న్యూస్):** క్షణికావేశంతో క్రిమిసంహారక మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గార్ల మండలం శేరిపురం మర్రి గూడెం శివారులోని చెవిటి తండా లో ఆదివారం జరిగింది. గార్ల ఎస్సై జీనత్ కుమార్ కథనం ప్రకారం చెవిటి తండా కు చెందిన బానోతు శ్రీనివాస్ (35) మోటార్ సైకిల్ ఫైనాన్స్ డబ్బులు చెల్లించే విషయంలో భార్య తో ఈనెల 25వ తేదీన చిన్న పాటి గొడవ జరిగింది . దీంతో క్షణికావేశానికి లోనైన శ్రీనివాస్ ఇంటి నుండి వెళ్లిపోయి అప్పసముద్రం చెరువుగట్టపైకి చేరుకొని తన వెంట తెచ్చుకున్న గడ్డి ముందు సేవించి స్పృహ కోల్పోయి పడిపోయాడు. ఈ విషయాన్ని అటుగా వెళ్లే బాటసారులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు హుటాహుటిన చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా రెండు రోజుల పాటు చికిత్స పొందుతూ మృతిచెందాడన్నారు. మృతుడు శ్రీనివాస్ అన్న భానోతు హనుమంతు ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# త్వరలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులు

### ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తాం

### ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



**జనగామ, జూలై 28 (నిఘా న్యూస్):** జర్నలిస్టులు నిత్య విద్యార్థుల్లా ఉంటూ కొత్త విషయాలను తెలుసుకోవాలని తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి వరంగల్ వెళుతున్న ఆయనకు జనగామలో టీయుడబ్ల్యూజే - ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి, కోశాధికారి ఓరుగంటి సంతోష్ ఆధ్వర్యంలో జనగామ జర్నలిస్టులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. జనగామ ఆర్టీసీ చౌరస్తాలో పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయనకు శాలువాలు కప్పి ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు త్వరలోనే శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయమై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పంపిణీ జరిగేలా చూస్తామన్నారు. జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించడంతోపాటు పక్కా గృహాల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేమిడి ఉపేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పార్నంది వెంకటస్వామి, ఇంగె మాధవరావు ,సీనియర్ జర్నలిస్టులు కన్నా పరశు రాములు, బొల్లు ఎల్లారెడ్డి, కొత్తపల్లి కిరణ్ కుమార్, వంగ శ్రీకాంత్ రెడ్డి, కాసాని ఉపేందర్, ఉల్లెంగుల మణికుమార్, లక్ష్మణ్ కుమార్, సందెన రమేష్, బండి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలంచి నరేందర్, రానా ప్రతాప్, శ్రీకాంత్ గౌడ్ పబ్బా వేణు, బిట్ల మధు, తౌటి గణేష్, సద్దనపు, ఉపేందర్, భాస్కర్, తిప్పారపు ఉపేందర్, జైపాల్ రెడ్డి, మణి, ఆశిష్ కుమార్, కుడికందుల కృష్ణ, ఎజాజ్, సాగర్, మంగ శంకర్, సుప్రీం, పవన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం




**గార్ల, జులై 28 (నిఘాన్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని విస్మరించిందని పి డి ఎస్ యూ మండల కార్యదర్శి మహేష్ అన్నారు. విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ గార్ల మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు అనంతరం. ఈ సందర్భంగా పిడి ఎస్ యూ మండల కార్యదర్శి మహేష్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి 21,292 కోట్లు 7.36 శాతం నిధులు ప్రకటించింది. ఈ వైఖరిని పిడిఎస్ యూ కార్యవర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద విద్యార్థికి ఉన్నత విద్య లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తుందని ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో పేర్కొంటూ ఈ బడ్జెట్ ప్రవేశపెట్టాడని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అందించేటువంటి గురుకులాలకు పక్కా భవనాలు లేకుండా, కనీస వసతులు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు స్కావెంజర్స్ లేరని విద్యకు సరిపడా బడ్జెట్ లేక వీరిని తీసేయడం జరిగిందని గత ప్రభుత్వంలో నేడు ప్రజాపాల కొనసాగిస్తున్నామని పదేపదే మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అదే తరహాలో విద్యకు అరకొర నిధులను కేవలం రాష్ట్ర బడ్జెట్లో 7.31శాతం నిధులు కేటాయించింది. ఒకపక్క యూనివర్సిటీలలో గ్రాంటును ప్రకటించి యూనివర్సిటీలలో అన్ని రకాల సౌకర్యాలు వసతులు కల్పించాలని ఉద్యమిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేవలం 500 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒక ఉస్మానియా యూనివర్సిటీకి 500 కోట్లు సరిపోయే పరిస్థితి ఈ రోజు లేదని అటువంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలకు ఈ గ్రాంట్ అనేటువంటిది ఎటు సరిపోని పరిస్థితి ఉంది. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు సాయి, చింటూ, వినయ్, పవన్,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులుగా ఆది శ్రీలక్ష్మి, రాధా లక్ష్మి





### అవార్డులు అందజేసిన మంత్రి తుమ్మల

**వైరా, జూలై 28 (నిఘా న్యూస్):** వైరాలో విద్య రంగంలో దూసుకు పోతున్న విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శేషు కుమార్ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార సభలో ఉత్తమ టీచర్లుగా ఇరువురు టీచర్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంపిక అయిన వారిలో వైరాకు చెందిన ఆది శ్రీలక్ష్మి, రాధాలక్ష్మి ఉన్నారు. వీరికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర చేతుల మీదుగా బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం జయప్రకాష్, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. విద్య రంగంలో పిల్లల భవిష్యత్తు కోసం తోడ్పడుతున్న ప్రైవేట్ టీచర్లకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉత్తమ టీచర్లు మాట్లాడుతూ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు మా బాధ్యతను మరింత పెంచిందని, రెట్టింపు ఉత్సాహంతో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతామని అన్నారు.

# ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మత్స్యకారులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య విజ్ఞప్తి



**గార్ల, జూలై 28 (నిఘా న్యూస్):** రాష్ట్ర మత్స్య సహకార సొసైటీ జారీ చేసిన సభ్యత్వ పత్రాలను గార్ల మండలం పుల్లూరు మత్స్య సొసైటీ సభ్యులకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య పంపిణీ చేశారు. ఆదివారం పుల్లూరు శివారు సూర్య తండాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సభ్యత్వ పత్రాలను సభ్యులందరికీ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ మత్స్య సహకార సంఘాలకు, మత్స్య కారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారిన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర మోహన్ రెడ్డి, బానోతు రవి, మత్స్య సొసైటీ అధ్యక్షుడు కిషన్, షేక్ యాకుబ్ పాషా, సురేష్, చాంద్ మాల్, కోల కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



బండ్లగూడ జాగిర్ హైదర్ షా కోర్ట్ పరిధిలోని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులై స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలువురు స్థానిక కార్పొరేటర్లు. దేవాలయ కమిటీ సభ్యులు స్థానికులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

*-రాజేంద్రనగర్, జులై 28 (నిఘా న్యూస్):*

## ఆగనంపూడి టోల్గేట్ ను ఎత్తివేయాలి




**విశాఖపట్నం, జూలై 28 (నిఘా న్యూస్):** అగనంపూడి టోల్గేట్ శాశ్వతంగా ఎత్తివేయాలని 78 వ వార్డు సిపిఎం కార్పొరేటర్ గంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టోల్ గేట్ కై పిలిచిన టెండర్లు వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ సందర్భంగా సిపిఎం స్టీల్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కామ్రేడ్ మరిడయ్య టోల్గేట్ వద్ద ఈరోజు ధర్నా నిర్వహించారు

### నరసయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**వలిగొండ, జూలై 28 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం అర్రూరు, నరసయ్య గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి, మాజీ ఎంపీపీ కీర్తిశేషులు తుమ్మల నరసయ్య విగ్రహావిష్కరానికి స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

### రైతాంగానికి అండగా నిలిచిన కాంగ్రెస్



**కంగ్టి, జూలై 28 (నిఘా న్యూస్):** కంగ్టి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ చారిత్రాత్మకం తెలంగాణ రైతాంగానికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం ఒక గొప్ప చారిత్రాత్మక విషయం, యావత్ భారతదేశం గర్వించదగిన సందర్భం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రైతు రాజ్యాన్ని స్థాపించే క్రమంలో రుణమాఫీ చేయడంతో రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉత్సాహంతో పంట సాగు విస్తీర్ణాన్ని పెంచే క్రమంలో ముందుకు పోతున్నారు. ఈ విషయంలో పార్టీలకతీతంగా అందరూ రుణమాఫీ పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేయాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం రైతుల పరిస్థితి చాలా దీనాతిదీనంగా ఉంది. పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లభించక, అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోయి అనేక మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఈ స్థితిలో రైతుకు భరోసాగా ప్రభుత్వం నిలబడడం ఆనందదాయకం.

## రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం



**మొవ్వ, జూలై 28 (నిఘా న్యూస్):** రోటరీ క్లబ్ కూచిపూడి 2024-25 సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం రవి ప్రకాష్ సిలికానాంధ్ర సాయి ఆరోగ్య హాస్పిటల్ నందు జరిగినది. ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ గవర్నర్ అసలేటి జ్యోతి అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం, ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగినది. 2024-25 సంవత్సరానికి గాను రోటరీ క్లబ్ అధ్యక్షునిగా కోనేరు మంజునాథ్, వైస్ ప్రెసిడెంట్ కొండవీటి అమర బాలేశ్వరరావు, సెక్రటరీ చిగురుపాటి కృష్ణారావు, జాయింట్ సెక్రెటరీ వీరబత్తిన రవిబాబు, ట్రెజరర్ పిన్నమనేని గోపాలకృష్ణ, సర్వీస్ ప్రాజెక్ట్ చైర్ బి వి ఆర్ ఎస్ సాయి, మెంబర్ షిప్ చైర్ దివి శ్రీరంగాచార్యులు, రోటరీ ఫౌండేషన్ చైర్ జొన్నలగడ్డ హనుమ కుమార్, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వరరావు, పబ్లిక్ ఇమేజ్ చైర్ కాశీభట్ల నారాయణమూర్తి, యూత్ ఆక్టివిటీ చైర్ దివి.రామకృష్ణ చార్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.



రాజానగరం నియోజక వర్గం సీతానగరం మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనకు విచ్చేసిన అగ్రికల్చర్, కోఆపరేషన్, మార్కెటింగ్, ఆనిమల్ హస్బండ్రీ, డైరీ డెవలప్మెంట్ అండ్ ఫిషరీస్ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు కి రాజానగరం వద్ద ఘన స్వాగతం పలికిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కార్యకర్తలు పాల్గొన్నారు.

*-కోరుకొండ, జూలై 28 (నిఘా న్యూస్):*

# ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం

- రైతులను అన్ని విధాల ఆదుకుంటాం
- పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందజేస్తాం
- మంత్రి అచ్చం నాయుడు



**కోరుకొండ, జూలై 28 (నిఘా న్యూస్):** గోదావరి నది వరద ఉధృతి ప్రభావం కారణంగా ముంపుకు గురైన పంట పొలాల రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ, కోఆపరేషన్, మార్కెటింగ్, పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ అండ్ ఫిషరీస్ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు. అన్నారు. ఆదివారం సాయంత్రం సీతానగరం మండలం రాపాక గ్రామంలో మంత్రి అచ్చం నాయుడు గోదావరి ఉధృతి కారణంగా నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ లు వున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టం అంచనా వెయ్యడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో పంట నష్ట నివారణా కోసం కొత్త వంగడాలు సృష్టిస్తామన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ఏటి గట్ల పటిష్టతకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్థానిక రైతులు మంత్రికి వివరిస్తూ గోదావరి వరద సమయంలో ప్రతి ఏటా ఈ ప్రాంతం లోని పంట పొలాలు ముంపుకు గురవుతున్నాయని, దీనివలన రైతులు పెట్టుబడులు నష్టపోతున్నామని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మంత్రి కింజారపు అచ్చం నాయుడు మాట్లాడుతూ భారీ వర్షాలు వరద కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఈ ప్రాంతం ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారుఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మంత్రికి వివరిస్తూ వర్షాలతో పాటు ప్రతి ఏడాది గోదావరి ప్రభావం చేత నీటిమట్టం పెరగడం వలన పొలాల్లో ఉన్న నీరు గోదావరిలో మార్గం లేక గురవుతున్నాయన్నారు. అదేవిధంగా సీతానగరం మండలంలో 13 వేల ఎకరాల్లో పంట వెయ్యగా సుమారు తొమ్మిది వేల ఎకరాల్లో వరి, 300 ఎకరాల్లో కూరగాయలు పంటల తోటలు ముంపుకి గురయ్యాయని మంత్రికి వివరించారు. స్థానిక శాసనసభ్యులు భారీ వర్షాలు వల్ల తనకు మండలంలోని పంట పొలాలు నీట మునుగుతున్నాయని అదే సమయంలో గోదావరి నది లోనికి వర్షపు నీరు వెళ్లే పరిస్థితి లేదని ఈ ప్రాంతంలోని తొర్రేడు వద్ద రివర్స్ పంపింగ్ ప్రాజెక్టును నిర్మిస్తే ముంపు నివారణ సాధ్యమవుతుందని వివరించారు. పంట నష్టాలు అంచనాలు అనంతరం నష్టపోయిన ప్రతి రైతు పంట నష్ట హరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. మంత్రి వెంట రాజానగరం శాసన సభ్యులు బత్తిన బలరామకృష్ణ, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, ఆర్డీవో చైత్ర వర్షిణి, వ్యవసాయ అధికారి ఎస్.మాధవ రావు, హార్టికల్చర్ అధికారి ఏ.దుర్గేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు బత్తిన వెంకట లక్ష్మీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**కూసుమంచిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**కూసుమంచి, జులై 28(నిఘా న్యూస్):** పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. తొలుత పాలేరులో సైడ్ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా వరకు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పల్లెల్లో మురుగునీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. ఇందుకోసం సీసీ, బీటీ రోడ్ల వెంట, వీధుల్లో పూర్తిస్థాయిలో డ్రైనేజీలు నిర్మిస్తామని అన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో ప్రైవేటు హాస్పిటళ్లలో చికిత్స చేయించుకున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు 37 మందికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు లోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, మంగీలాల్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, జొన్నలగడ్డ రవి, రామ సహాయం మాధవి రెడ్డి, హాఫీజుద్దీన్, మంకెన వాసు, బజ్జూరి వెంకటరెడ్డి, భీష్మా చారి, యడవల్లి రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శీలం వీరభద్రం, పుల్లారెడ్డి, రామిరెడ్డి, పెంద్ర అంజయ్య, జీవన్ రెడ్డి, రమేష్ రెడ్డి, మామిడి వెంకన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణి మృతి

- బంధువుల ఆరోపణలు
- ఆందోళన చేయకుండా అడ్డుకున్న పోలీసులు







**పెబ్బేరు, జూలై 28 (నిఘా న్యూస్):** నాలుగు నెలల గర్భిణి మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణ మంటూ మృతురాలి బంధువులు పెబ్బేరు పోలీస్ స్టేషన్ ఎదుట ఆదివారం ఆందోళన నిర్వహించారు. బాధితులు, తెలిపిన వివరాల ప్రకారం శ్రీ రంగాపురం మండలం నాగసానిపల్లి గ్రామానికి చెందిన సరిత అలియాస్? పుష్పలత(22)కు 8 నెలల క్రితం చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామానికి చెందిన ఎల్లస్వామితో వివాహం జరిగింది. ప్రస్తుతం 4 నెలల గర్భిణి.. అనారోగ్య కారణాల వల్ల సరిత పుట్టింట్లోనే ఉంటోంది. శనివారం రాత్రి పది గంటల సమయంలో వాంతులు,కడుపులో నొప్పి వస్తుందని పెబ్బేరు పట్టణంలోని బ్రహ్మరెడ్డి ప్రజావైద్యశాల మల్టీ స్పెషాలిటీ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ డాక్టరు అందుబాటులో లేకపోవడంతో నర్సులు డాక్టరుతో ఫోన్లో మాట్లాడి మెసేజులు పంపించి ఆసుపత్రిలో చేర్చుకొని వైద్యం చేశారు. తెల్లవారుజామున 3గంటల సమయంలో పేషెంటు పరిస్థితి సీరియస్‌గా ఉందని నర్సులు డాక్టరుకు సూచించగా అప్పుడు డాక్టరు వచ్చి సరితను పరీక్షించి పరిస్థితి విషమంగా ఉంది కర్నూలుకు వెళ్లాలని చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు ప్రైవేటు అంబులెన్స్ మాట్లాడుకొని కర్నూలు కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి డాక్టర్లు రెండు గంటల క్రితమే గర్భిణీ మృతి చెందినట్లు నిర్ధారించారు. అదేవిధంగా పోస్టుమార్టం చేసిన డాక్టర్లు సైతం కడుపులో రెండు గర్భసంచులు ఉండటంతో అందులో ఒక సంచి బ్లాస్ట్ అయి గర్భిణి మృతి చెందినట్లు గ్రామస్థులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న నాగసానిపల్లి గ్రామస్థులు, బాధిత కుటుంబ సభ్యులు పెబ్బేరులోని ప్రైవేటు ఆసుపత్రికి వద్దకు చేరుకొని ఆందోళన చేయాలని చూడగా పోలీసులు రంగ ప్రవేశం చేసి దానిని అడ్డుకున్నారు. మృతదేహాన్ని పట్టణంలోకి రానివ్వకుండా బైపాస్ వద్ద కొంతసేపు ఆపి అక్కడ ట్రాఫిక్ అవుతుందని అంబులెన్సును పీజేపీ క్యాంపులోనే ఉంచారు. ఈ మొత్తం హైడ్రామా అనంతరం అక్కడి నుంచి కొందరు బంధువులు, గ్రామస్థులు పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో హాస్పిటల్ యాజమాన్యంతో పంచాయతీ పెట్టారు. ఈ విషయమై పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్? రెడ్డిని వివరణ కోరగా మాకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, శ్రీరంగాపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావచ్చని తెలిపారు.

## మెరసం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

**రచయితలకు పురస్కారాలు అందజేసిన**

**మెదక్ జిల్లా రచయితల సంఘం**



**పటాన్‌చెరు, జూలై 28 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రామచంద్రాపురం పట్టణంలోని కాకతీయ నగర్ రామాలయంలో పుస్తకావిష్కరణ, మెరసం పురస్కారాలు, కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ సాహితీవేత్త రుక్మాభట్ల కృష్ణమూర్తి అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన ఐదు మెరసం పద్యరత్నాలు, శ్రీ లక్ష్మీ శతకం, శ్రీ గురు లీలామృతం, రాణి శంకరమ్మ, సుధీమణి శతకం పుస్తకాల ఆవిష్కరణ వాటి సమీక్షలు చేపట్టారు. అనంతరం సిరిసనగండ్ల వేంకటరమణాచార్యుల అధ్యక్షతన డాక్టర్ ఆచార్య వేణుకు ప్రవచన సుధాంశు బిరుదు, మార్గం కృష్ణమూర్తి, దీపక్ న్యాతి, అద్దంకి లక్ష్మికి మెరసం పురస్కారాలు అందజేశారు. అనంతరం కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా అంజయ్య, మాడుగుల భాస్కర శర్మ, మంగళంపర్తి వెంకటేశం, పల్లె పెంటారెడ్డి, ప్రత్యేక అతిథులుగా కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, శ్రీపాద రామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మజస్వామి, మెదక్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ముడుంబై ఆచార్య పద్మశ్రీ, ప్రధాన కార్యదర్శి సూర్య నారాయణశర్మ, ఉపాధ్యక్షులు కాశీనాథ్, కోశాధికారి బస్వరాజు, పెన్షనర్ల సంఘం జనరల్ సెక్రటరీ రాములు, మెరసం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.?

## మ్యానువల్ పహాణి రైతులకు రుణమాఫీ చేయాలి





**కారేపల్లి, జూలై 28 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని పట్టా బుక్ సంబంధం లేకుండా మ్యానువల్ పహాణి, ఈ సేవా పహాణీలపై రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ 2024 పథకం వర్తింప చేయాలని కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గమిడి నరసింహారావు, సట్టు వీరభద్రం కోరారు. అదివారం కారేపల్లి మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ సంఘంలో పరిధిలోనే రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

## మహిళల చైతన్యంతోనే కుటుంబాలలో సంతోషం

**మహిళల చైతన్యంతోనే కుటుంబాలలో సంతోషం**

**నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చైర్మన్ ముక్కర్ల సుధ**





**హైదరాబాద్, జూలై 28 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ కు చెందిన ముక్కర్ల సుధ నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్, జిల్లా మహిళా విభాగం చైర్ పర్సన్‌గా నియమించారు. నగరంలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన నియామక పత్రాలను సంస్థ నేషనల్ చైర్మన్ ఎంవిఎల్ నాగేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నల్ల మాస శ్రీకాంత్ ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ముక్కర్ల సుధ మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా చైతన్యవంతులైతేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు పురుషులకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటుతున్నా, ఇప్పటికీ అణచివేతకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం, రాజకీయాల్లోనూ సరైన భాగస్వామ్యం కోసం మహిళలను చైతన్య పరిచే విధంగా తన వంతు కార్యక్రమాలను చేపడతానని ఆమె ప్రకటించారు. మహిళలు తమ కుటుంబ అవసరాల కోసం కొనుగోలు చేసే ప్రతి విషయంలోనూ అన్యాయానికి గురవుతున్నారని, కల్తీ ఆహార పదార్థాలు, నకిలీ ఉత్పత్తులతో పాటు నిత్య జీవనంలో ఉపయోగపడే అనేక వస్తువులను కొనుగోలు చేసే విషయంలో జరుగుతున్న మోసాలపై చైతన్యవంతం చేసేందుకు శిక్షణ తరగతులను నిర్వహిస్తామని ఆమె వివరించారు. మహిళల స్థితిగతులను మెరుగుపరిచే విధంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ నేతృత్వంలో తన వంతు బాధ్యతలను నిర్వహిస్తానని, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చైర్ పర్సన్ గా ఎన్నికైన ముక్కర్ల సుధ ప్రకటించారు.






ఉప్పల్ పరిధిలోని సిడిఎఫ్‌డి సెంటర్‌లో ఇంక్యుబేషన్ సెంటర్ స్టార్ట్ అప్ ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. ఎన్విరాన్మెంటల్ సెక్టార్ పై ఇది కొనసాగుతుందని తెలిపారు. లార్వా డైవర్సిటీ అప్లికేషన్, అనిమల్ డైవర్టెడ్ ప్రోటీన్ లాంటి వాటి పై విస్తృతంగా వివిధ పరిశోధనలు జరపనున్నారు. సిడిఎఫ్‌డి అనేక పరిశోధనలకు నిలయంగా మారుతుంది. - ఉప్పల్, జూలై 28(నిఘా న్యూస్):

### అంబర్ పేటలో అమ్మవారికి...

## గవర్నర్ దత్తాత్రేయ కిషన్ రెడ్డి పూజలు

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు, వివిధ పార్టీల నేతలు**





**అంబర్‌పేట్, జూలై 28(నిఘా న్యూస్):** శివసత్తుల పూనకాలు పోతరాజుల విన్యాసాలు, డోలు దరువులు. డప్పుల చప్పుళ్ళు యువత కేరింతలు, నృత్యాల నడుమ అంబర్ పేట మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. బోనాల పండుగను పురస్కరించుకొని అంబర్ పేట పరిసరాల్లోని బస్తీలు, కాలనీలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. దేవాలయ పరిసరాలు బుజిలి మహంకాళి అమ్మవారికి జై నినాదాలతో మార్మోగాయి. తెల్లవారుజాము నుండే అంబర్ పేట పరిసరాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి క్యూలైన్ల ద్వారా మహంకాళి అమ్మవారికని దర్శించుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు, సాకలు తొట్టెలలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఎమ్మెల్సీలు బల్మూరు వెంకట్, మహేష్ కుమార్ గౌడ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు నూతి శ్రీకాంత్ గౌడ్,శివసేన రెడ్డి, మెట్టు సాయికుమార్, చల్లా నరసింహారెడ్డి,ప్రొఫెసర్ కోదండరాం, అంబర్ పేట శంకర్, కార్పొరేటర్లు పద్మ, దూసరి లావణ్య గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, ఉమా రమేష్ యాదవ్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన సేవాసమితి ఏర్పాట్లు చేసింది. సాయంత్రం పలహారపుబండ్లు, తొట్టెల ఊరేగింపులు కన్నుల పండువగా జరిగాయి. వివిధ బస్తీల నుంచి డీజే పాటలు యువకుల నృత్యాల నడుమ పలహారపుబండ్లు, తొట్టెలలను భారీ ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి, కాచిగూడ ఏసిపి రఘు పర్యవేక్షణలో అంబర్ పేట ఇన్స్పెక్టర్ అశోక్ ఆధ్వర్యంలో మహంకాళి దేవాలయం పరిసరాలలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందు జాగ్రత్తగా వైద్య శిబిరాలను, అంబులెన్స్ ను అందుబాటులో ఉంచారు.

## లాల్ దర్వాజా అమ్మ వారికి బండి పూజలు



**లాల్‌దర్వాజా, జులై 28 (నిఘా న్యూస్):** ఆషాడ మాస మహంకాళి బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని లాల్ దర్వాజా లోని సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్. సాదరంగా ఆహ్వానించి బండి సంజయ్ కి బుక్క వేణుగోపాల్ ఇరువురికి అమ్మవారి ఆశీస్సుల తోపాటు తీర్థప్రసాదాలను అందించి ఘనంగా శాలువాతో సత్కరించిన్న దేవాలయ కమిటీ సభ్యులు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక మన బోనాల పండుగ అని అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండి రైతులతో పాటు రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం బిజెపి నాయకులు పొన్న వెంకటరమణ సగృహంలో ఏర్పాటు చేసిన తేనిటీ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాహిత్యం సమాజ హితాన్ని కోరుకుంటుంది

- రిఫ్లెక్షన్స్ కవితలు నేటి తరానికి అవసరం
- మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి





**వనపర్తి, జులై 28(నిఘా న్యూస్):** సాహిత్యం సమాజ హితాన్ని, సామాజిక ప్రయోజనాన్ని కోరుతుందని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని యాదవ సంఘ భవనంలో ప్రముఖ కవి, రచయిత నాగవరం బాల్ రాం రచించిన రిఫ్లెక్షన్స్ పుస్తకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుస్తకావిష్కరణ చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యం ఒక దేశ సంస్కృతిని ప్రతిబింబింపజేయడమే గాక మానసిక వికాసం, పరిణితిని కలిగిస్తుందని వివరించారు. నాగవరం బాల్ రాం గత యాభై ఏళ్ల తమ సాహిత్య జీవితంలో మనిషికి సమాజానికి సంబంధించిన అనేక అంశాలను వివిధ కోణాలలో విశ్లేషించి కవితలు రాశారని అన్నారు. సమాజంలో వివాదాలు, వివక్షలు లేకుండా ప్రశాంతంగా ఉండేలా మనిషి ఎదగాలనేది ఆయన ఆకాంక్ష అని నిరంజన్ రెడ్డి తెలిపారు. మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత జీవితంలోనూ సాహిత్య జీవితంలోనూ నాగవరం బాల్ రాం అజాత శత్రువుగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు. రిఫ్లెక్షన్స్ కవితలు నేటి తరం చదవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అందుకు ఆ పుస్తకాలు జిల్లాలోని ప్రతి పాఠశాలకు అందజేసేలా తాను ఆర్థిక సాయం అందజేస్తానని అన్నారు. నిర్వాహకులు కవి, రచయిత బాల్ రాం ను శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో సన్మానించారు. అతిథులుగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ప్రముఖ వైద్యులు డా. భూపేష్ కుమార్, సుజాతమ్మ, కిరణ్ కుమార్, సత్తార్, చిన్న రాములు మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, నాగన్న,గులాం ఖాదర్, సాహితీ వేత్తలు కోట్ల వెంకటేశ్వర రెడ్డి వనపట్ల సుబ్బయ్య, డా.వీరయ్య, బైరోజు చంద్ర శేఖర్,నారాయణ రెడ్డి, బండారు శ్రీనివాసులు, వహీద్ ఖాన్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com